TG/TEL/25/A3731

నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-320 | పేజీలు:-4 | శనివారం 28-11-2026

Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:320 | pages:04 | Saturday - 28-10-2026

జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వండి



నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 27,2026: వాహనదారులు జీబ్రా క్రాసింగ్ వద్ద ఆగి, వృద్ధులు, విద్యార్థులు మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా రోడ్డు దాటేందుకు సహకరించండి. కాస్త ఓపిక అందరి భద్రతకు బాట వేస్తుంది.

ఢిల్లీని పట్టినోడే బాదిషా!

- ఇది అసలు అదును, కావాలి వ్యూహానికి పదును
- జాతీయ పార్టీలతో కలబడితేనే తెలంగాణ నిలబడేది
- పట్టు పెంచాలి, కాంగ్రెస్, బీజేపీని తరిమికొట్టాలి
- సంకీర్ణ యుగంలో ప్రాంతీయ పార్టీలే నిర్ణాయక శక్తులు
- కేంద్రంలో చక్రం తిప్పగలిగితేనే తెలంగాణకు ప్రయోజనం
- నిన్న తమిళనాడు.. నేడు బీహార్, ఏపీ.. చెప్తున్న పాఠమిదే
- బడితె ఉన్నోడిదే బర్రె!.. పలుపు పక్కోడికిస్తే పనెట్లయితది?
- బీఆర్ఎస్‌కు మెజార్టీ ఎంపీ సీట్లిస్తే.. రాష్ట్రం దశ-దిశ మారదెట్ల?





2లో

అర్థమయ్యేలా చెప్పే దమ్ముంటే, చెప్పి ఒప్పించే చతురత ఉంటే తెలంగాణ తప్పకుండా వింటది. ఆ విజ్ఞత, వివేకం ఇక్కడి సమాజానికి తప్పకుండా ఉంది. ఇదీ కేసీఆర్ తెలంగాణ గురించి గొప్పగా చెప్పే మాట. ఆ నమ్మిక, పూనికతోనే ఆయన ఉద్యమంలోకి దిగారు. తెలంగాణ ఎందుకు రాష్ట్రం కావాలో, ఎలా అవుతుందో చెప్పారు. తెలంగాణ మాత్రమే కాదు; యావద్దేశం శ్రద్ధగా విన్నది. ఆమోదించింది కూడా! కేసీఆర్ అఖండ

చాలా కాలం తర్వాత మంచి సినిమా చూశా

- ‘ఆకాశంలో ఒక తార’ సినిమా అద్భుతంగా ఉందన్న కేటీఆర్
- దుల్కర్ సల్మాన్, శ్రుతిహాసన్ నటన చిత్రానికి మరింత బలం చేకూర్చిందని ప్రశంస
- తొలి చిత్రంతోనే అద్భుత ప్రతిభ చాటిన సాత్విక వీరవల్లికి ప్రత్యేక అభినందనలు తెలిపిన కేటీఆర్



ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘ఆకాశంలో ఒక తార’ సినిమాపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసల జల్లు - మిగతా 2 లో

ఇంటిపన్ను కడితేనే ఇందిరమ్మ బీమా.. క్షేత్రస్థాయిలో అధికారుల షరతులు!

- ఇందిరమ్మ బీమాకు ఇంటి పన్ను మెలిక పెట్టిన కార్యదర్శులు
- పన్ను చెల్లిస్తేనే ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్న వైనం
- ఒకే పంచాయతీలో రూ.లక్ష వరకు పన్ను వసూలు
- క్షేత్రస్థాయిలో నిలదీసిన స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు
- బీమాకు పన్నుతో సంబంధం లేదని స్పష్టం చేసిన ఎంపీడీవో



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ‘ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం’ నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ పంచాయతీలకు- మిగతా 2 లో

అమెరికాను ముంచెత్తిన వరదలు, మంచు తుపాను

- థాంక్స్ గివింగ్ వేళ అమెరికాను వణికించిన భారీ తుపాను
- దాదాపు 10 లక్షల ఇళ్లలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- చరిత్రలో తొలిసారి న్యూయార్క్ మేసీస్ పరేడ్ వాయిదా
- వేల సంఖ్యలో విమాన సర్వీసులు ఆలస్యం, రద్దు
- న్యూజెర్సీ, న్యూయార్క్‌లలో ఎమర్జెన్సీ ప్రకటన



అమెరికాలో అత్యంత ఘనంగా జరుపుకునే ‘థాంక్స్ గివింగ్’ పండుగ వేళ ప్రకృతి తీవ్ర ప్రకోపం చూపించింది. భారీ వర్షాలు,- మిగతా 2 లో

ఐదేళ్లలో 2.4 కోట్ల ఉద్యోగాలకు ఎసరు.. ఏఐపై జేపీ మోర్గాన్ నివేదిక

- ఏటా 1.3 శాతం నాలెడ్జ్ వర్కర్ల ఉద్యోగాలకు ముప్పని వెల్లడి
- ఒక్క అమెరికాలోనే సుమారు 1.6 కోట్ల ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం
- లేఆఫ్స్ కంటే కొత్త నియామకాలు ఆపడం ద్వారానే సర్దుబాటు
- ప్రస్తుతం అమెరికాలో 6 శాతం పని గంటల్లోనే ఏఐ వినియోగం
- ఉద్యోగాల తొలగింపు కంటే పనుల స్వభావంలోనే ప్రధాన మార్పులు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ విపణిలో తీవ్ర అలజడి మొదలుకానుంది. రాబోయే ఐదేళ్ల కాలంలో - మిగతా 2 లో

రూ.500 కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలకే ‘1601’ సిరీస్ నంబర్లు



- ట్రాయ్ నుంచి ‘1601’ నంబర్ సిరీస్ విస్తరణ ఉత్తర్వులు
- ప్రమోషనల్ కాల్స్‌పై పూర్తి స్థాయి నిషేధం
- రూ. 500 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న సంస్థలకే అవకాశం
- సేవలు, లావాదేవీల సమాచారం కోసం మాత్రమే నంబర్ల కేటాయింపు
- 180 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆపరేటర్లకు ఆదేశం

టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) వినియోగదారుల భద్రత, మోసపూరిత - మిగతా 2 లో

డీలిమిటేషన్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్!

- మహిళా రిజర్వేషన్ల అమలుకు కొత్త ప్రతిపాదన..
- లోక్‌సభ స్థానాలు 50 శాతం పెంపునకు నిర్ణయం.
- 2051 వరకు రాష్ట్రాల మధ్య ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తి కొనసాగింపు.
- నవంబర్ 30 నుంచి పార్లమెంట్‌లో కీలక చర్చ.



2లో

దేశ రాజకీయ వ్యవస్థలో కీలక మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డీలిమిటేషన్ ప్రక్రియతో పాటు మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు ఈ నిర్ణయం వెలువడటం

ఓటర్ల వివరాలు బయటపడేలా ఈసీ వెబ్‌సైట్‌లో లోపం

‘రాయిటర్స్’ గుర్తించడంతో సవరణ



- ఓటర్ పోర్టల్‌లో సెక్యూరిటీ లోపాన్ని సరిచేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- రాయిటర్స్ సమాచారంతో రంగంలోకి దిగిన ఈసీ ఐటీ విభాగం
- ఓటర్ల వ్యక్తిగత వివరాలు పత్రాల డేటా బహిర్గతం కాకుండా చర్యలు
- ఎన్నికల వేళ ఓటర్ డేటా భద్రతపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆందోళన
- పోర్టల్‌లో సమస్య అనుకోకుండా జరిగి ఉండొచ్చన్న మాజీ ఈసీ అశోక్ లవాసా

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తన అధికారిక ఓటర్ పోర్టల్‌లో - మిగతా 2 లో

డీలిమిటేషన్‌తో ఏపీలో లోక్‌సభ స్థానాల సంఖ్య 38కి పెరుగుతుంది

- మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు సీఎం చంద్రబాబు మద్దతు
- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగదన్న సీఎం
- ప్రస్తుతమున్న లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచాలని ప్రతిపాదన
- 50 శాతం పెంపుతో ఏపీలో ఎంపీ స్థానాల సంఖ్య 38కి పెరుగుతుందని వివరణ
- రెండు కీలక బిల్లులకూ అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



2లో

మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు దేశ జనాభా పెరుగుదలకు అనుగుణంగా పార్లమెంటు స్థానాల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ

లోక్‌సభ స్థానాలు 815కు పెంపు

- 2051 దాకా ఫ్రీజ్!: కేంద్ర కేబినెట్ సంచలన ఆమోదం!
- లోక్‌సభ సీట్లు 50 శాతం పెంపు బిల్లుకు కేంద్ర కేబినెట్ అమోదం
- ప్రస్తుతం ఉన్న 543 స్థానాలు దాదాపు 815కు పెరిగే అవకాశం
- దక్షిణాది రాష్ట్రాల దామాషా నిష్పత్తి తగ్గకుండా సమన్యాయం
- నవంబరు 30 నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంట్ భేటీలో బిల్లు ప్రవేశం
- కేంద్రం వ్యూహాన్ని అడ్డుకునేందుకు శనివారం ఇండియా కూటమి భేటీ

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుపై కేంద్ర ప్రభుత్వం చారిత్రక ముందడుగు వేసింది. శుక్రవారం ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం (కేబినెట్) రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ తాజా నిర్ణయం ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్యను ఏకరీతిగా 50 శాతం పెంచనున్నారు. దీంతో ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ సభ్యుల సంఖ్య దాదాపు 815 స్థానాలకు చేరనుంది. అంతేకాకుండా, పెరిగిన ఈ స్థానాల సంఖ్యపై రాబోయే 25 ఏళ్ల పాటు.. - మిగతా 2 లో



TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
శనివారం 28-11-2026

రూ.500 కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలకే '1601' సిరీస్ నంబర్లు: ట్రాయ్

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వ రంగాలు కాకుండా ఇతర విభాగాల్లోని అర్హత కలిగిన సంస్థలకు సైతం '1601' సిరీస్ నంబర్లను విస్తరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తమ కస్టమర్లకు కేవలం సర్వీస్, ట్రాన్సాక్షనల్ వాయిస్ కాల్స్ చేయడానికి మాత్రమే ఈ నంబర్లను ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) కేటాయించే ఈ సిరీస్‌ను రెండో దశ కింద అమలు చేస్తున్నారు. నిర్దేశిత అర్హతలు ఉన్న కంపెనీలకు మాత్రమే ఈ నంబర్లను కేటాయిస్తామని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. తాజా మార్గదర్శకాల ప్రకారం రిటైల్ చైన్లు, ఈ-కామర్స్ సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ ల్యాబొరేటరీలు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు (ఐఎస్పీ) ఈ నంబర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వీటితో పాటు ఆటోమొబైల్ విక్రయాలు, రిపేర్-సర్వీసింగ్ సంస్థలు, ట్రావెల్ ఏజెన్సీలు, కమర్షియల్ ఎయిర్‌లైన్స్, ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లు, క్యాబ్ అగ్రిగేటర్లు, లెండింగ్ సర్వీస్ ప్రొవైడర్లు (ఎన్‌బీఎఫ్‌సీ) కూడా ఈ సిరీస్ పొందేందుకు అర్హులని పేర్కొంది ఈ నంబర్ల కేటాయింపునకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలను విధించారు. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కనీసం ఒక ఏడాదిలోనైనా రూ. 500 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ సాధించిన సంస్థలకు మాత్రమే 1601 సిరీస్ నంబర్లు లభిస్తాయి. అలాగే డీటీహెచ్, హెడ్‌ఎండ్-ఇన్-ది-స్కై (హెచ్ఈఐ), ఐటీటీవీ, ఎంఎస్ఓ (మల్టీ-సిస్టమ్ ఆపరేటర్స్) వంటి డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫామ్ ఆపరేటర్లకు గత 12 నెలల్లో ఏదైనా ఒక నెలలో కనీసం 10 లక్షల మంది (1 మిలియన్) సబ్‌స్క్రైబర్లు ఉండాలని స్పష్టం చేశారు. భారతీయ చట్టాల ప్రకారం ఇక్కడ నమోదైన కంపెనీలకు మాత్రమే ఈ సిరీస్ వర్తిస్తుంది. గతంలో మొదటి దశ కింద యుటిలిటీస్, లాజిస్టిక్స్, కొరియర్ సర్వీస్ రంగాలకు ఈ 1601 సిరీస్‌ను అనుమతించారు. ఈ నంబర్ల ద్వారా ప్రమోషనల్ లేదా వాణిజ్య ప్రకటనల కాల్స్ చేయడానికి అనుమతి లేదు. సాధారణంగా సైబర్ మోసగాళ్లు సాధారణ 10 అంకెల మొబైల్ నంబర్లను ఉపయోగించి ప్రముఖ కంపెనీల పేరిట వినియోగదారులను మోసం చేస్తుంటారు. ఈ నంబర్ సిరీస్‌ను కేవలం ధ్రువీకరించిన సంస్థలకే ఇవ్వడం వల్ల వ్యాపారాల పేరుతో వచ్చే మోసాలను నివారించవచ్చని, వినియోగదారులు కూడా నిజమైన కాల్స్‌ను సులభంగా గుర్తించవచ్చని మంత్రిత్వ శాఖ వివరించింది. అర్హత ఉన్న సంస్థలన్నింటినీ 180 రోజుల్లోగా ఈ సిరీస్‌కు అనుసంధానించాలని (ఆన్‌బోర్డింగ్, మైగ్రేషన్ పూర్తి చేయాలని) యాక్సెస్ ప్రొవైడర్లను ట్రాయ్ ఆదేశించింది.

ఓటర్ల వివరాలు బయటపడేలా ఈసీ వెబ్‌సైట్‌లో లోపం

మొదటిపేజీ తరువాయి – తలెత్తిన సాంకేతిక భద్రతా లోపాన్ని గుర్తించి సరిదిద్దింది. ఓటర్ల వ్యక్తిగత వివరాలతో పాటు వారు అప్‌లోడ్ చేసిన గుర్తింపు పత్రాల వివరాలు బహిర్గతమయ్యే ప్రమాదం ఉందని గుర్తించిన వెంటనే కమిషన్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించారు. రాయిటర్స్ కథనం ప్రకారం.. 2025 జూన్‌లో ఎన్నికల సంఘం ఓటర్ పోర్టల్‌లో 'కాల్-బుకింగ్' అనే సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. పోర్టల్‌లోకి లాగిన్ అయిన ఓటర్లు సంబంధిత ఎన్నికల అధికారి నుంచి కాల్‌బ్యాక్ కోరేందుకు ఈ సదుపాయం కల్పించారు. అయితే, బ్రౌజర్‌లోని డెవలపర్ టూల్స్ నెట్‌వర్క్ ట్యాబ్‌ను పరిశీలించినప్పుడు తెరవెనుక ఉన్న అత్యంత కీలకమైన డేటా బయటపడుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఓటర్ రిజిస్ట్రేషన్ లేదా వివరాల మార్పు కోసం సమర్పించిన ఫారాల రిఫరెన్స్ నంబర్లతో పాటు, సాధారణ వెబ్‌పేజీలో కనిపించని ఓటర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్ ఐడీలు, పుట్టిన తేదీలు, చిరునామాలు, వారు అప్‌లోడ్ చేసిన పాస్‌పోర్ట్ తదితర గుర్తింపు పత్రాల ఫైల్ పాత్‌లు కూడా కనిపిస్తున్నట్లు బయటపడింది. ఈ భద్రతా లోపాన్ని సైబర్ పరిశోధకులు కరణ్ సైనీ, ఎహ్రాజ్ అహ్మద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించారు. సర్వర్ కేవలం వినియోగదారుడి లాగిన్ స్థితిని మాత్రమే తనిఖీ చేస్తోందని, రికార్డులను చూసే ప్రాపృత హక్కులను (యాక్సెస్ రైట్స్) సరిగ్గా ధ్రువీకరించడం లేదని వారు స్పష్టం చేశారు. రిఫరెన్స్ నంబర్లు సులభంగా ఊహించే క్రమంలో ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఓటర్ల సమాచారాన్ని స్వయంచాలకంగా సేకరించే ముప్పు ఉందని హెచ్చరించారు. పరీక్షల సమయంలో ఒక రాయిటర్స్ ప్రతినిధి సైతం తన సొంత గుర్తింపు పత్రాన్ని సులభంగా డౌన్‌లోడ్ చేసుకోగలిగారు. నెల రోజుల పాటు నిర్వహించిన పరిశోధన అనంతరం, 2026 అక్టోబర్ 26న రాయిటర్స్ ఈ విషయాన్ని మొదటగా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై స్పందన కోరుతూ పలుమార్లు సంప్రదించగా, నవంబర్ 26న ఈసీ ప్రతినిధి స్పందిస్తూ.. సమస్యను పరిష్కరించేందుకు ఐటీ విభాగాన్ని ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం కొద్ది గంటల్లోనే సున్నితమైన వ్యక్తిగత వివరాలు, డాక్యుమెంట్ ఫైల్ పాత్‌లు పోర్టల్‌లో కనిపించకుండా ఎన్నికల సంఘం చర్యలు పూర్తి చేసింది. ఈ మార్పులను రాయిటర్స్‌తో పాటు భద్రతా పరిశోధకులు కూడా ధ్రువీకరించారు. అయితే, ఈ లోపం ఎంతకాలంగా కొనసాగుతోంది? ఎంతమంది ఓటర్ల వివరాలు బహిర్గతమయ్యాయి? ఎవరైనా దుర్వినియోగం చేశారా? అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఓటర్ల జాబితాల సవరణపై రాజకీయ చర్చ సాగుతున్న సమయంలో ఈ వ్యవహారం వెలుగుచూడటం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఈ అంశంపై స్పందిస్తూ.. ఇది తీవ్ర ఆందోళనకరమని, ఓటర్ల ప్రొఫైలింగ్ లేదా వారిని ప్రభావితం చేసే ప్రమాదముందని పేర్కొన్నారు. మరోవైపు, మాజీ ఎన్నికల కమిషనర్ అశోక్ లవాసా రాయిటర్స్‌తో మాట్లాడుతూ, పోర్టల్‌లో డేటా కనిపించడం అనుకోకుండా జరిగిన పొరపాటుగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

అమెరికాను ముంచెత్తిన వరదలు, మంచు తుపాను

మొదటిపేజీ తరువాయి – పెనుగాలులు, ఆకస్మిక వరదలు, దట్టమైన మంచు తుపానులతో దేశంలోని పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ముఖ్యంగా అమెరికా తూర్పు తీర రాష్ట్రాలపై తుపాను ప్రభావం తీవ్రంగా పడింది. ఈ విపత్తు కారణంగా దాదాపు 10 లక్షల ఇళ్లు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల అమెరికావ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభించింది. 2,200 కంటే ఎక్కువ విమాన సర్వీసులు ఆలస్యంగా నడవగా, 400కి పైగా విమానాలు పూర్తిగా రద్దయ్యాయి. రోడ్లు, రైలు మార్గాలు సైతం వరద నీటిలో మునిగిపోయాయి.న్యూయార్క్ నగరంలో ఏటా అట్టహాసంగా నిర్వహించే ప్రపంచ ప్రఖ్యాత 'మేసీస్ థాంక్స్ గివింగ్ డే పరేడ్' చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వాయిదా పడింది. వీధుల్లో తిరిగే భారీ బెలూన్లకు బలమైన గాలుల వల్ల ప్రమాదం పొంచి ఉండటంతో అధికారులు ఈ పరేడ్‌ను శనివారానికి వాయిదా వేశారు. ఈ వార్షిక వేడుక ఇలా వాయిదా పడటం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు వరదల తీవ్రత దృష్ట్యా న్యూజెర్సీ, న్యూయార్క్‌లలోని పలు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ విధించారు. న్యూజెర్సీలోని అవలోన్, ఓషన్ సిటీలలో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. రోడ్లు జలమయం కావడంతో కార్లలో చిక్కుకుపోయిన అనేకమందిని సహాయక బృందాలు రక్షించాయి. నార్త్ కరోలినా నుంచి దక్షిణ న్యూ ఇంగ్లాండ్ వరకు తీవ్ర ప్రభావం పడగా, చెసాపీక్ బే బ్రిడ్జ్-టన్నెల్, ఎన్‌సీ 12 ప్రధాన రహదారులను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. మేరీల్యాండ్‌లో విద్యుత్ సమస్యల కారణంగా దాదాపు 20 లక్షల మందికి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మిడ్‌వెస్ట్ రాష్ట్రాలైన ఇల్లినాయిస్, మిస్సోరీలలో భారీగా మంచు కురిసింది. మిస్సోరీలోని సెయింట్ లూయిస్‌లో 7.3 అంగుళాలు, సెయింట్ జెనెవీవ్‌లో 14 అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. వెంట్జ్‌విల్లేలో ఒక ఐస్ అరేనా పైకప్పు మంచు ధాటికి కుప్పకూలింది. అలాగే, పశ్చిమ తీరంలోని కాలిఫోర్నియాలో భారీ అలలు, కెరటాల తీవ్రతకు తీర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. పసిఫికా పీర్ కొంత భాగం సముద్రంలో కూలిపోగా, రైలు పట్టాలు దెబ్బతినడంతో ఆమ్‌ట్రాక్ పసిఫిక్ సర్ఫ్‌లైనర్ సేవలను నిలిపివేశారు. ఈ విపత్తుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. ఫ్లోరిడా వరదలకు సంబంధించి ఇప్పటికే డిజాస్టర్ డిక్లరేషన్‌పై సంతకం చేశామని, తూర్పు తీర తుపాను నష్టంపై ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే విజ్ఞప్తులను పరిశీలిస్తామని వెల్లడించారు. తీవ్రమైన గాలులు, రాకాసి అలలు, వరదల కలయికతో లక్షలాది మంది ప్రజల పండుగ ఉత్సాహం నీరుగారిపోయింది.

లోక్‌సభ స్థానాలు 815కు పెంపు

మొదటిపేజీ తరువాయి – అంటే 2051 వరకు ఎలాంటి మార్పు లేకుండా 'ఫ్రీజ్' (స్తంభింపజేయడం) విధించనున్నట్లు సమాచారం. ఈ బిల్లు పూర్తి విధివిధానాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు. అయితే అన్ని రాష్ట్రాల ప్రస్తుత దామాషా (ప్రపోర్షనల్ షేర్) ప్రాతినిధ్యం మారకుండా యథాతథంగా కొనసాగించాలని కేంద్రం భావిస్తోంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి అన్యాయం జరుగుతుందన్న ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. డీఎంకే వంటి విపక్ష పార్టీలు ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాయి. వీటికి చెక్ పెట్టేందుకే అన్ని రాష్ట్రాల్లో సమానంగా 50 శాతం సీట్లు పెంచే ఫార్ములాను కేంద్రం తెరపైకి తెచ్చింది. తద్వారా దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గకుండా కాపాడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. నవంబరు 30 నుంచి డిసెంబరు 3 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే డీలిమిటేషన్, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రభుత్వం సభ ముందుకు తీసుకురానుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. సభలో అత్యంత కీలక అంశాలపై చర్చ జరగనుందని, విపక్షాలు అనవసర వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. గత ఏప్రిల్‌లో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేకపోవడంతో ఈ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. కేంద్రం తాజా ఎత్తుగడపై విపక్ష శిబిరంలో తీవ్ర చర్చ మొదలైంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఈ నిర్ణయంపై మండిపడ్డారు. ఇది 'భాజపా చేసిన అతిపెద్ద తప్పు' అని, ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల లబ్ధి కోసమే ఇలా చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకునేందుకు 'ఇండియా' కూటమి ఉమ్మడి వ్యూహం రచిస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో శనివారం ఉదయం 11 గంటలకు విపక్ష పార్టీల నేతల అత్యవసర సమావేశం జరగనుంది.

ఐదేళ్లలో 2.4 కోట్ల ఉద్యోగాలకు ఎసరు.. ఏఐపై జేపీ మోర్గాన్ నివేదిక

సుమారు 2.4 కోట్ల (24 మిలియన్ల) నాలెడ్జ్ వర్కర్ ఉద్యోగాలపై ఏఐ తీవ్ర ప్రభావం చూపే ప్రమాదముందని అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజ సంస్థ జేపీ మోర్గాన్ వెల్త్ మేనేజ్‌మెంట్ నివేదిక సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ఉద్యోగులు చేసే పనులను ప్రత్యామ్నాయంగా ఏఐ టెక్నాలజీతో పూర్తి చేయించేందుకు కంపెనీలు మొగ్గు చూపుతుండటమే ఇందుకు కారణమని విశ్లేషించింది.

ఇంటిపన్ను కడితేనే ఇందిరమ్మ బీమా.. క్షేత్రస్థాయిలో అధికారుల షరతులు!



మొదటిపేజీ తరువాయి – వెళ్తున్న ప్రజలకు అధికారులు మెలికలు పెడుతున్నారు. పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పెడుతున్న వింత నిబంధనలతో సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పన్ను చెల్లించిన వారి వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, పన్ను బకాయి ఉన్నవారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకానికి ఇంటి పన్నుతో లింకు పెట్టడం ఏంటని పలువురు ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బందిని బహిరంగంగానే నిలదీసినా అధికారుల తీరు మారలేదు. పన్ను కడితేనే ఆన్‌లైన్ చేస్తామంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఈ పద్ధతి ద్వారా ఇప్పటికే ఒకే గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు ఏకంగా లక్ష రూపాయల వరకు ఇంటి పన్ను వసూలు చేసినట్లు సమాచారం ఈ వ్యవహారం చివరకు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సైతం వెళ్లిందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కాగా, ఈ నిబంధనపై పాలకుర్తి ఎంపీడీవో రమేశ్ స్పందించారు. ఇందిరమ్మ బీమా పథకం నమోదుకు, ఇంటి పన్ను వసూళ్లకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని, సంబంధిత గ్రామ పంచాయతీకి వెళ్లి పరిస్థితిని సమీక్షించినట్లు ఆయన వివరణ ఇచ్చారు.

డీలిమిటేషన్‌తో ఏపీలో లోక్‌సభ స్థానాల సంఖ్య 38కి పెరుగుతుంది

మొదటిపేజీ తరువాయి – విద్య, ఉద్యోగం, ఆర్థిక రంగాల్లో మహిళలు ఇప్పటికే తమ ప్రతిభను చాటుకుంటున్నారని, రాజకీయాల్లోనూ వారికి తగిన ప్రాధాన్యం దక్కాల్సిన సమయం వచ్చిందని వివరించారు. మహిళా సాధికారతకు సామాజిక, ఆర్థిక భాగస్వామ్యంతో పాటు రాజకీయ భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని తెలిపారు. దేశంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా 1976లో నియోజకవర్గాల పునర్విభజన జరిగిందని, అప్పట్లో దేశ జనాభా 58.8 కోట్లుగా ఉన్నప్పుడు లోక్‌సభలో 543 స్థానాలు ఉండేవని చెప్పారు. ప్రస్తుతం దేశ జనాభా దాదాపు 147 కోట్లకు చేరుకున్న తరుణంలోనూ అదే సంఖ్య కొనసాగడం సమంజసం కాదన్నారు. 1971లో ప్రతి 10 లక్షల మందికి ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహిస్తే, ప్రస్తుతం సగటున 27 లక్షల మందికి ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహించాల్సి వస్తోందని వివరించారు. నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం పెంచడం ద్వారా ప్రతి 18 లక్షల మందికి ఒక ఎంపీ ఉండేలా మార్పు తీసుకురావచ్చని, తద్వారా ప్రజల సమస్యలను చట్టసభల్లో సమర్థంగా వినిపించే అవకాశం దక్కుతుందని అభిప్రాయపడ్డారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళనలపై చంద్రబాబు స్పందించారు. గతంలో జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. కేవలం 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన మాత్రమే పునర్విభజన చేపడితే సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ ప్రాతినిధ్యంలో నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, అన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న స్థానాలపై ఏకరూపంగా 50 శాతం సీట్లు పెంచే విధానం అత్యంత సరైనదని ప్రతిపాదించారు. ఈ విధానం అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్‌లోని లోక్‌సభ స్థానాలు ప్రస్తుతమున్న 25 నుంచి 38కి పెరుగుతాయని సీఎం వివరించారు. అలాగే తమిళనాడులో 59, కర్ణాటకలో 42, తెలంగాణలో 26, కేరళలో 30 స్థానాలకు పెరుగుతాయని, వెరసి దక్షిణాది రాష్ట్రాల్లో మొత్తం పార్లమెంటు స్థానాల సంఖ్య 195కు చేరుతుందని విశ్లేషించారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా సమాఖ్య సమతుల్యత కాపాడబడుతుందని తెలిపారు. 2029 సాధారణ ఎన్నికల నాటికి ఈ నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కావాల్సి ఉందని, అప్పుడే మహిళా రిజర్వేషన్ల సమర్థ అమలుకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు హయాంలోనే మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజకీయ ప్రాతినిధ్యానికి పునాది వేశారని చంద్రబాబు గుర్తుచేశారు. అనంతరం ద్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు కృషి జరిగిందని, ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక మేయర్ స్థానాలను మహిళలే దక్కించుకోవడం వారి ఎదుగుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇప్పటికే తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని తెలిపారు. ఈ నెలాఖరులో జరిగే పార్లమెంటు సమావేశాల్లో సభ్యులందరూ మహిళా రిజర్వేషన్ల బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గతంలో చోటుచేసుకున్న రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశ ప్రయోజనాలు, మహిళల భవిష్యత్తు దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు ఈ కీలక బిల్లులకు ఏకగ్రీవంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు దోహదపడే బిల్లులను వ్యతిరేకించే రాజకీయ పార్టీలను దేశంలోని మహిళలు తిరస్కరిస్తారని ఆయన స్పష్టం చేశారు.

ఢిల్లీని పట్టినోడే బాద్‌షా!

మొదటిపేజీ తరువాయి – వాక్పటిమ, అద్భుత వాగ్ధాటి, అనితర సాధ్యమైన వ్యూహరచన.. కాదనుకున్న తెలంగాణను సాధించింది. రాదనుకున్న రాష్ట్రాన్ని తెచ్చి పెట్టింది. నాడు గోలకొండపై తెలంగాణ రాష్ట్ర జెండా ఎగిరిందంటే ఆనాటి సంకీర్ణ రాజకీయమే అసలైన సమయ సందర్భం. మరి 2029లో ఖాయంగా ఏర్పడే సంకీర్ణ శకంలో ఎర్రకోటను గుప్పిట పట్టుకోవడం ఎలా సంభవం? ఎంపీ సీట్లను గుండుగుత్తగా బీఆర్ఎస్‌కు అప్పగించడమే అందుకు ఏకైక మార్గం! సంకీర్ణం నుంచి రాష్ట్రాన్నే తెచ్చుకున్నప్పుడు మిగతా వాటిని సాధించడం ఎంతలో పని?! గడ్డిపోచలన్నిటినీ కలిపి ఎంటి తాడు పేనితే ఎంతటి మదగజాన్నైనా బంధించవచ్చని మనకు తెల్వదా? కావాల్సిందల్లా అదును చూసి వ్యూహానికి పదును పెట్టడమే. మతం, కులం అని మాయమాటల మంత్రాంగాలు చేసే జాతీయ పార్టీలకు ఓట్ల కర్రుగాల్చి సీట్ల వాత, కోత పెట్టడమే! ఎద్దును చూస్తే ముద్దొస్తది.. దున్నబోతే దుఃఖమొస్తది! ఇదీ తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పరిస్థితి. నేటి కాలంలో బడితె ఉన్నోనిదే బర్రె!మరి పలుపు పగ్గం పక్కోడికిస్తే పాలెట్ల వస్తయి? ఉరికురికి ఊరికిపోయి సాధిస్తా అనే కారును కాదని గురకపెట్టినోడికి సద్దికడితే ఏం లాభం? కష్టపడే మొగడు కమ్మలు చేయిస్తే, అప్పుగల్ల మొగడు అమ్ముకు తిన్నడన్నట్టు, కేసీఆర్ కష్టపడి తెలంగాణ సాధించి అభివృద్ధి చేస్తే, కాంగ్రెస్, బీజేపీలు ఆగం పట్టించినయ్! సైగా ఆగభోగాలు అంకాలమ్మవి, పొలికేకలు పోలేరమ్మవన్నట్టు ఆరోపణలతో వీధినబడుతున్నయ్! మోదీ- షా ఎన్నిసార్లు పొర్లు దండాలు పెట్టినా... కాంగ్రెస్ ఎన్ని తిరి తెర్లు వేషాలు వేసినా లాభం లేదు. దేశంలో ఏవైపు నుంచి వస్తున్న సంకేతాలు చూసినా ఈసారి గెలిచేది బీజేపీ కాదు. కాంగ్రెస్ అంతకంటే రాదు. వచ్చేది సంకీర్ణ సర్కార్.. కాదు, కాదు; సంక్లిష్ట సంకీర్ణ సర్కార్! గల్లీలో మనమే, ఢిల్లీలో మనమే అని ఇంటి పార్టీ వెంట నిలిస్తే.. ఢిల్లీ మన తెలంగాణ గల్లీకి దిగిరాక తప్పదు గాక తప్పదు! ఎవర్నో గెలిపించి యాచించే కన్నా, రాజకీయాలు తర్వాత; రాష్ట్రం, ప్రజలు, ప్రయోజనాలు ముందు! తెలంగాణ యువతీ యువకులు, మేధావులు, రచయితలు, రైతులు, విద్యావంతులు, ఉద్యోగులు, కవులు కళాకారులు ఇప్పటికైనా తెలంగాణ కోల్పోయింది ఏమిటో గుర్తించాలి. ఇకపై మన రాష్ట్రానికి ఏం కావాలో గమనించి నినదించాలి. ఒక తమిళనాడు, ఒక బీహార్, ఒక బెంగాల్ మనకు ఆదర్శం కావాలి. అందుకు చర్చల పర్వం.. ప్రచార యుద్ధం ఇప్పుడే మొదలుకావాలి. మనం గెలిచి సంకీర్ణమైతే లాభమిది 2005-06 నుంచి 2013-14 వరకు దేశ జీడీపీ సగటు వార్షిక వృద్ధిరేటు 7.62 మాత్రమే కానీ అదే సమయంలో తమిళనాడు జీఎస్‌డీపీ సగటు వార్షిక వృద్ధి రేటు 9.15 శాతం. పదేండ్లలో తమిళనాడు ఆర్థిక వ్యవస్థ దేశ సగటు కంటే వేగంగా అభివృద్ధి చెందింది. కారణం కేంద్ర సంకీర్ణ ప్రభుత్వంలో డీఎంకే కీలక భాగస్వామిగా ఉండటం. 2004 నుంచి 2009 వరకు యూపీఏ సంకీర్ణ ప్రభుత్వంలో తమిళనాడు పార్టీల నుంచి 12 మంది మంత్రులుగా ఉన్నారు. అందులో ఏకంగా ఏడుగురు డీఎంకేకు చెందినవారే. తెలంగాణకు ఇలాంటివి అవసరమా? కాదా? తేల్చుకోవాల్సిన సందర్భం.సంకీర్ణ ప్రభుత్వాలను శాసించి ఏ రాష్ట్రపు పార్టీ కేంద్రం నుంచి ఎలాంటి లబ్ధి పొందిందో, ఎన్నెన్ని పథకాలు, ప్రయోజనాలు సాధించుకున్నదో తెలిపే కథనం బడితె ఉన్నోడిదే బర్రె! ఎప్పటి నుంచో ఉన్న మాట. ఇప్పటికీ రూఢీ అయిన మాట. రాజకీయాల్లో అంతే! సీట్లు గెలిచిన పార్టీదే అధికారం. సంకీర్ణ ప్రభుత్వాల యుగంలో చిన్న పార్టీలూ అవసరం, ఆధారమే. గడ్డిపోచలూ బ్రహ్మాస్త్రాలే. బీజేపీ ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారుతున్న నేపథ్యంలో, కేంద్రంలో ఏర్పడబోయేది కచ్చితంగా సంకీర్ణమే అని తేలిపోయింది. కూటమి ఏదైనా.. బలం ఉన్న పార్టీలకే పెద్దపీట దక్కున్నది. ఎక్కువ సీట్లు ఉన్న పార్టీలకే కీలక పదవులు! ఎక్కువ సీట్లు గెలిచిన రాష్ట్రాలకే నిధులు! ప్రాతినిధ్యం ఉన్న రాష్ట్రాలకే ప్రాజెక్టులు! మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు మొదలైనప్పటినుంచీ ఇదే కొనసాగుతున్నది. యూపీఏ హయాంలో కీలక భాగస్వామిగా ఉన్న డీఎంకే అడిగిన ప్రతి ఒక్కటీ తమిళనాడుకు దక్కింది. ఆ ఒక్క పార్టీ నుంచే ఏకంగా 12 మంది కేంద్రమంత్రులయ్యారు. రైల్వే, జాతీయ ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడులు కాకుండా.. 2004-14 మధ్య పదేండ్లలో తమిళనాడు రూ.1.52 లక్షల కోట్ల నిధులను డిమాండ్ చేసి మరీ రాబట్టగలిగింది. ఇప్పుడు ఎన్డీయే హయాంలోనూ అంతే. కీలక మద్దతుదారులుగా ఉన్న టీడీపీ, జేడీయూలు ఆడిందే ఆట, పాడిందే పాట. జాతీయ పార్టీలు ఢిల్లీలో కుర్చీని కాపాడుకునేందుకు ఎవరేమి అడిగినా ఇస్తాయి. ఇవ్వాలి. ఇవ్వక తప్పదు. కుర్చీని కాపాడాలంటే సంకీర్ణ పక్షాల కోర్కెలు, డిమాండ్లు తీర్చక తప్పదు. ఇద్దరిదీ అవసరార్థపు అనుబంధం. అది ఉభయతారకం. ఒకరి కోర్కెలు మరొకరు తీర్చక తప్పదు. అది తెలుసు కాబట్టే బీజేపీ టీడీపీ, జేడీయూలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నది. ఆ పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్, బీహార్‌కు మిగిలిన రాష్ట్రాలకు మించి ప్రయోజనాలు కల్పిస్తున్నది. నిత్యం 'వన్ నేషన్' అని మాట్లాడే మోదీ సర్కార్.. ఆ రెండు రాష్ట్రాలకు మాత్రం

నిజం
దృష్టి తెలుగు న్యూస్
శనివారం 28-11-2026

దక్షిణ మధ్య రైల్వే లో 6.9 మెగావాట్ల

సౌర విద్యుత్ సామర్థ్యం ఏర్పాటు

31 నెలల్లో 7.32 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి..4,963 టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గింపు

2030 నాటికి నెట్-జీరో కార్బన్ లక్ష్యం దిశగా కీలక ముందడుగు

నిజం న్యూస్ హైదరాబాద్ 27నవంబర్ , 2026: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గత 31 నెలల కాలంలో 6.9 మెగావాట్ల సామర్థ్యం గల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఫలకాల ప్రారంభం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం 2030 నాటికి భారతీయ రైల్వేల నెట్-జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్య సాధన దిశగా కీలక ముందడుగు దక్షిణ మధ్య రైల్వే భారత ప్రభుత్వం చేపట్టిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన పరిధిలో గత 31 నెలల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద 6.9 మెగావాట్ల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసింది. 2024 ఫిబ్రవరి 13న ప్రారంభించబడిన ఈ పథకం ద్వారా భవనాల పైకప్పులపై సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, తద్వారా సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకోవడమైనది దక్షిణ మధ్య రైల్వే, ఈ చొరవలో భాగంగా సికింద్రాబాద్ , హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మరియు లాలాగూడ వర్క్‌షాప్‌లోని రైల్వే ప్రాంగణాలలో అందుబాటులో ఉన్న పైకప్పు స్థలాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంది. వినియోగ స్థానం వద్దే స్వచ్ఛమైన మరియు పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేయడానికి, అలాగే కార్బన్ ఉద్గారాలను మరియు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. 31 అక్టోబర్ , 2026 నాటికి, సికింద్రాబాద్ డివిజన్ 2.93 మెగావాట్ల (ఎమ్.డబ్లు. పి) పైకప్పు సౌర విద్యుత్ సామర్థ్యాన్ని, హైదరాబాద్ డివిజన్ 2.60 మెగావాట్ల (ఎమ్.డబ్లు. పి) , నాందేడ్ డివిజన్ 0.50 మెగావాట్ల (ఎమ్.డబ్లు.పి) మరియు లాలాగూడ వర్క్‌షాప్ 0.87 మెగావాట్ల (ఎమ్.డబ్లు.పి) సామర్థ్యాన్ని ప్రారంభించాయి. 2030 నాటికి నికర సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించాలనే భారతీయ రైల్వే లక్ష్యం దిశగా ఈ విజయం ఒక ముఖ్యమైన ముందడుగు. అంతేకాకుండా, ఈ సౌర విద్యుత్ ప్లాంట్లు రైల్వే ప్రాంగణాలలో దీర్ఘకాలిక ఆర్థిక పొదుపునకు కూడా దోహదపడతాయి. దక్షిణ మధ్య రైల్వే 2024-25, 2025-26 మరియు 2026-27 ఆర్థిక సంవత్సరాల్లో (2026 అక్టోబర్ 31 వరకు) మొత్తం 31 నెలల కాలంలో 7.32 మిలియన్ యూనిట్ల (ఎమ్.యూ) సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం విశేషం. తద్వారా ఒక అంచనా ప్రకారం 4,963 టన్నుల కార్బన్ డయాక్సైడ్ (జూ2) ఉద్గారాలను తగ్గించగలిగింది. అదేవిధంగా, రైల్వే బోర్డు నిర్దేశించిన 4.8 మెగావాట్ల లక్ష్యాన్ని అధిగమించి, 6.9 మెగావాట్ల స్థాపిత సౌర విద్యుత్ సామర్థ్యాన్ని సాధించింది. దక్షిణ మధ్య రైల్వే పర్యావరణహిత, స్వచ్ఛమైన రైల్వే వ్యవస్థ దిశగా తన నిబద్ధతను కొనసాగిస్తూ, అదనంగా మరో 2.5 మెగావాట్ల (ఎమ్.డబ్లు.పి) సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, పీఎం సూర్య ఘర్ యోజన విజయవంతమైన అమలులో కీలక పాత్ర పోషించిన విద్యుత్ విభాగం అధికారులు, సిబ్బంది చేసిన విలువైన కృషిని అభినందించారు. భారతీయ రైల్వేకు పీఎం -- సూర్య ఘర్ ఎక్సలెన్స్ అవార్డు -- 2026 లభించడంలో అధికారులు మరియు సిబ్బంది అందించిన విశేష సేవలను ఆయన ప్రశంసించారు. భారతదేశానికి రైల్వే వ్యవస్థ జీవనాడి వంటిదని, పర్యావరణహితమైన, స్వచ్ఛమైన రవాణా వ్యవస్థను నిర్మించాల్సిన బాధ్యత కూడా రైల్వేలపై ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛమైన, హరితమైన, మెరుగైన భారతదేశ నిర్మాణానికి దోహదపడేలా సుస్థిర ఇంధన విధానాలను అవలంబించడం ఎంతో అవసరమని జనరల్ మేనేజర్ స్పష్టం చేశారు.

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గత 31 నెలల కాలంలో 6.9 మెగావాట్ల సామర్థ్యం గల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఫలకాల ప్రారంభం

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం

2030 నాటికి భారతీయ రైల్వేల నెట్-జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్య సాధన దిశగా కీలక ముందడుగు





దక్షిణ మధ్య రైల్వే భారత ప్రభుత్వం చేపట్టిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన పరిధిలో గత 31 నెలల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద 6.9 మెగావాట్ల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసింది. 2024 ఫిబ్రవరి 13న ప్రారంభించబడిన ఈ పథకం ద్వారా భవనాల పైకప్పులపై సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, తద్వారా సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకోవడమైనది దక్షిణ మధ్య రైల్వే, ఈ చొరవలో భాగంగా సికింద్రాబాద్ , హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మరియు లాలాగూడ వర్క్‌షాప్‌లోని రైల్వే ప్రాంగణాలలో అందుబాటులో ఉన్న పైకప్పు స్థలాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంది. వినియోగ స్థానం వద్దే స్వచ్ఛమైన మరియు పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేయడానికి, అలాగే కార్బన్ ఉద్గారాలను మరియు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. 31 అక్టోబర్ , 2026 నాటికి, సికింద్రాబాద్ డివిజన్ 2.93 మెగావాట్ల (ఎమ్.డబ్లు. పి) పైకప్పు సౌర విద్యుత్ సామర్థ్యాన్ని, హైదరాబాద్ డివిజన్ 2.60 మెగావాట్ల (ఎమ్.డబ్లు. పి) , నాందేడ్ డివిజన్ 0.50 మెగావాట్ల (ఎమ్.డబ్లు.పి) మరియు లాలాగూడ వర్క్‌షాప్ 0.87 మెగావాట్ల (ఎమ్.డబ్లు.పి) సామర్థ్యాన్ని ప్రారంభించాయి. 2030 నాటికి నికర సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించాలనే భారతీయ రైల్వే లక్ష్యం దిశగా ఈ విజయం ఒక ముఖ్యమైన ముందడుగు. అంతేకాకుండా, ఈ సౌర విద్యుత్ ప్లాంట్లు రైల్వే ప్రాంగణాలలో దీర్ఘకాలిక ఆర్థిక పొదుపునకు కూడా దోహదపడతాయి. దక్షిణ మధ్య రైల్వే 2024-25, 2025-26 మరియు 2026-27 ఆర్థిక సంవత్సరాల్లో (2026 అక్టోబర్ 31 వరకు) మొత్తం 31 నెలల కాలంలో 7.32 మిలియన్ యూనిట్ల (ఎమ్.యూ) సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం విశేషం. తద్వారా ఒక అంచనా ప్రకారం 4,963 టన్నుల కార్బన్ డయాక్సైడ్ (జూ2) ఉద్గారాలను తగ్గించగలిగింది. అదేవిధంగా, రైల్వే బోర్డు నిర్దేశించిన 4.8 మెగావాట్ల లక్ష్యాన్ని అధిగమించి, 6.9 మెగావాట్ల స్థాపిత సౌర విద్యుత్ సామర్థ్యాన్ని సాధించింది. దక్షిణ మధ్య రైల్వే పర్యావరణహిత, స్వచ్ఛమైన రైల్వే వ్యవస్థ దిశగా తన నిబద్ధతను కొనసాగిస్తూ, అదనంగా మరో 2.5 మెగావాట్ల (ఎమ్.డబ్లు.పి) సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, పీఎం సూర్య ఘర్ యోజన విజయవంతమైన అమలులో కీలక పాత్ర పోషించిన విద్యుత్ విభాగం అధికారులు, సిబ్బంది చేసిన విలువైన కృషిని అభినందించారు. భారతీయ రైల్వేకు పీఎం -- సూర్య ఘర్ ఎక్సలెన్స్ అవార్డు -- 2026 లభించడంలో అధికారులు మరియు సిబ్బంది అందించిన విశేష సేవలను ఆయన ప్రశంసించారు. భారతదేశానికి రైల్వే వ్యవస్థ జీవనాడి వంటిదని, పర్యావరణహితమైన, స్వచ్ఛమైన రవాణా వ్యవస్థను నిర్మించాల్సిన బాధ్యత కూడా రైల్వేలపై ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛమైన, హరితమైన, మెరుగైన భారతదేశ నిర్మాణానికి దోహదపడేలా సుస్థిర ఇంధన విధానాలను అవలంబించడం ఎంతో అవసరమని జనరల్ మేనేజర్ స్పష్టం చేశారు.

హుడా ట్రక్ పార్కింగ్ భూముల వేలంపై ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి

హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం.. ప్రజా ప్రయోజనాల పరిరక్షణపై మా పోరాటం కొనసాగుతుంది:మాధవరం కాంతారావు

నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 27,2026: కూకట్‌పల్లి -- మూసాపేట హుడా ట్రక్ పార్కింగ్ భూముల వేలం, హైకోర్టు తీర్పు మరియు ప్రజా ప్రయోజనాల పరిరక్షణ. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేటలో ఉన్న హుడా ట్రక్ పార్కింగ్ భూములను హెచ్ఎండిఏ వేలం వేయడానికి నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నేను మాధవరం కాంతారావు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఈ భూములు గతంలో ప్రజా ప్రయోజనాల కోసం సేకరించిన భూములని, వాటిని ప్రైవేటు వాణిజ్య ప్రయోజనాల కోసం వేలం వేయడం సరైనదేనా అనే అంశాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

1. హైకోర్టులో ఏం జరిగింది?

2026 నవంబర్ 27వ తేదీన తెలంగాణ హైకోర్టు ఈ భూముల వేలానికి సంబంధించి దాఖలైన రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలను (ూ×ూం) కొట్టివేసింది.

గౌరవ న్యాయస్థానం ప్రజా ప్రయోజనాల పరంగా జోక్యం చేసుకోవడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ పిటిషన్లను డిస్మిస్ చేసింది.

దీంతో హెచ్ఎండిఏ వేలం ప్రక్రియ కొనసాగించడానికి న్యాయపరమైన అడ్డంకి తొలగింది.

అయితే, హైకోర్టును ఆశ్రయించడం వెనుక మా ఉద్దేశం వ్యక్తిగత ప్రయోజనం కాదు. ప్రజలకు ఉపయోగపడాల్సిన భూముల భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తడమే మా ప్రయత్నం.

2. ఏ భూమిని వేలం వేస్తున్నారు?

మూసాపేట గ్రామం, కూకట్‌పల్లి మండలం, మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హుడా ట్రక్ పార్కింగ్ భూముల్లో 3.15 ఎకరాల విస్తీర్ణం వేలానికి ప్రతిపాదించబడింది.

సర్వే నంబర్లు:

- 121ూ నుంచి 141 వరకు
- 146
- 147
- 155 నుంచి 157 వరకు

ఈ సర్వే నంబర్ల పరిధిలోని భూములకు సంబంధించి హెచ్ఎండిహెచ్ఎండిఏనోటిఫికేషన్ జారీ చేసింది.

3. అసలు ఈ భూములను ఎందుకు సేకరించారు?

పిటిషనర్ల వాదన ప్రకారం, గతంలో ఈ ప్రాంతంలో ట్రక్ పార్కింగ్, రవాణా సదుపాయాలు వంటి ప్రజా ప్రయోజనాల కోసం భూములు సేకరించారు. రైతుల నుంచి భూములు సేకరించినప్పుడు వారి భూములపై ఉన్న హక్కులు, పరిహారం, భూముల అసలు సేకరణ ఉద్దేశం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అందువల్ల ప్రజా ప్రయోజనాల కోసం సేకరించిన భూములను వేలం వేయడానికి ముందు వాటి అసలు ఉద్దేశం, చట్టపరమైన పరిస్థితులు, స్థానిక ప్రజల అవసరాలను సమగ్రంగా పరిశీలించాలని మేము కోరుతున్నాము.

4. ప్రభుత్వ వాదన ఏమిటి?

ఈ కేసులో ప్రభుత్వం కూడా తన వాదనలు న్యాయస్థానం ముందు ఉంచింది.

- గతంలో ప్రతిపాదించిన ట్రక్ టెర్మినల్ ప్రాజెక్టు అమలులోకి రాలేదని ప్రభుత్వం పేర్కొంది.
- ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ప్రాంతంలో ట్రక్ టెర్మినల్ అవసరం లేదని వాదించింది.
- మంగళపల్లి, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో ట్రక్ పార్కింగ్ సదుపాయాలు కల్పించినట్లు తెలిపింది.
- భూమిని పారదర్శకమైన వేలం ద్వారా విక్రయించి, ఆ ఆదాయాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించవచ్చని ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదించారు.

ఈ వాదనలన్నింటినీ పరిశీలించిన అనంతరం హైకోర్టు పిటిషన్లను కొట్టివేసింది.

5. ప్రజలు ఆలోచించాల్సిన ముఖ్యమైన ప్రశ్నలు

1. గతంలో ప్రజా ప్రయోజనాల కోసం సేకరించిన భూముల భవిష్యత్తు ఏమిటి?
2. ఈ భూములను వేలం వేయడానికి ముందు స్థానిక ప్రజల అవసరాలను పూర్తిగా పరిశీలించారా?
3. భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్, రవాణా అవసరాలకు ఈ ప్రాంతంలో ఎలాంటి ప్రణాళిక ఉంది?
4. స్థానిక ప్రజలకు పార్కింగ్, రోడ్లు, ఇతర పౌర సదుపాయాల కోసం భూములు అవసరం లేదా?
5. ఈ భూముల వినియోగంపై సమగ్ర ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందా?
6. మా పోరాటం కొనసాగుతుంది -- ప్రజా ప్రయోజనాల కోసం

హైకోర్టు తీర్పును మేము గౌరవిస్తున్నాము. అయితే ఈ భూముల వినియోగంపై ప్రజలకు ఉన్న సందేహాలు, భవిష్యత్తు అవసరాలు చర్చకు రావాల్సిన అవసరం ఉంది. ప్రజా ప్రయోజనాల కోసం సేకరించిన భూముల విషయంలో పారదర్శకత ఉండాలి. రైతుల నుంచి సేకరించిన భూముల చరిత్రను, ప్రభుత్వ రికార్డులను, అసలు సేకరణ ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేయాలి. ప్రజలకు ఉపయోగపడే పార్కింగ్ సదుపాయాలు, రవాణా మౌలిక సదుపాయాలు లేదా ఇతర అవసరమైన పౌర సదుపాయాల కోసం ఈ భూములను వినియోగించే అవకాశాలను కూడా పరిశీలించాలి. కూకట్‌పల్లి, మూసాపేట, బాలానగర్, సనత్‌నగర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ భూముల చరిత్రను, వేలం ప్రక్రియను, ప్రభుత్వ నిర్ణయాలను తెలుసుకోవాలి. ఇది కేవలం ఒక వ్యక్తికి లేదా ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదు. మన ప్రాంత భవిష్యత్తుకు, ప్రజా ఆస్తుల వినియోగానికి సంబంధించిన అంశం.ప్రజా ఆస్తులు ప్రజల అవసరాలకు ఉపయోగపడాలి. ప్రజల హక్కులు, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి.

ట్రక్ పార్క్ పేరుతో మాధవరం కృష్ణారావు రాజకీయాలు

రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే నిరసనలు: మదన్ మోహన్



హైదరాబాద్ నవంబర్ 27 నిజం న్యూస్ కూకట్‌పల్లి: ట్రక్ పార్క్ స్థలాన్ని వేలం వేయవద్దంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న నిరసనలు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గుర్తుకురాని ప్రజా సమస్యలు ఇప్పుడు ఎలా గుర్తుకొచ్చాయని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్రక్ పార్క్ స్థలంలో స్టేడియం నిర్మించాలనే ఆలోచన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు ఎమ్మెల్యే సిద్ధమా అని సవాల్ విసిరారు. అర్హులైన దళితులకు దళితబంధు, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన జాప్యంపై అప్పట్లో ఎందుకు నిరసనలు చేపట్టలేదని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములను వేలం వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలకు కావాల్సింది రాజకీయ నిరసనలు కాదని, అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన అని మదన్ మోహన్ పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో జరిగిన భూ కేటాయింపులు, ప్రభుత్వ భూముల వినియోగంపై సమగ్ర విచారణకు సహకరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను రాజకీయాలకు ఉపయోగించుకోకుండా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సూచించారు.

సీవరేజ్ పైపులైన్ పనులు ఎందుకు పూర్తి చేయలేదు?

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం.. వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశం







నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 27,2026: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18 వద్ద శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించి, ఇటీవల రాత్రి కురిసిన వర్షానికి స్థానిక ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ ప్రాంతంలో సీవరేజ్ పైపులైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, పనులు అసంపూర్తిగా ఉండటంపై ఎమ్మెల్యే అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో ప్రారంభించిన పనులను ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను ప్రశ్నించారు. వెంటనే పనులను పూర్తి చేయాలని, పనులు పూర్తయ్యే వరకు వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని, పనులను నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై వేం నరేందర్ రెడ్డి తో నేతలు చర్చలు

పాత కాంగ్రెస్ నేతలకు గుర్తింపునివ్వాలి.. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లా



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 27,2026: శుక్రవారం ఉదయం రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వాహకంగా కలసిన ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు లు కలిసి ప్రస్తుతము కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి మాట్లాడుతూ రేపు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే అవకాశాలు ఉన్నాయని వాటి కోసం ప్రభుత్వ పథకాలు కింది స్థాయిలోకి వెళ్ళే విధంగా కస్ట పడి పనిచేసినచో అలాగే పాత కాంగ్రెస్ పార్టీ నాయకులను గుర్తించి శక్తి యాప్ మరియు డిజిటల్ మెంబర్ షిప్ తో పాటు రేవంత్ రెడ్డి ఎంపీ గా పోటీ చేసిన సందర్భంలో మరియు ప్రతి కరుడు కట్టిన కాంగ్రెస్ వాది కి తగిన విధంగా గుర్తింపు ఇవ్వాలని కోరగా తక్షనేమే మీరు ఏ ఐ సి సి సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి సందీప్ ని, మరియు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ తో కూడా చర్చ చేయమని సూచించారు, వేం నరేందర్ రెడ్డి చెప్పిన విధంగా మేం వెళ్లి, ఇంచార్జి సందీప్ ని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ పరిస్థితి చర్చిందజరిగింది ఇట్టి కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చందిరి కొండల్ రెడ్డి లు పాల్గొన్నారు

బెదిరింపులకు భయపడి డబ్బులు ఇవ్వద్దు

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి: ప్రజలకు పోలీసుల సూచనలు

క్రైమ్ నం. 1251/2026 । కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్, సైబరాబాద్

నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 27,2026: బస్ స్టాప్‌లు, వాణిజ్య ప్రాంతాల్లో అపరిచితులు పరిచయాలు ఏర్పాటు చేస్తామని చెప్పి పక్కకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే, వారితో వెళ్లవద్దు. జనసంచారం ఉన్న ప్రదేశంలోనే ఉండండి. కేసు పెడతామని లేదా పరువు తీస్తామని బెదిరించి డబ్బు అడిగితే, వారి మాటలకు భయపడి నగదు ఇవ్వవద్దు, ఫోన్‌పే లేదా ఇతర యూపీఐ యాప్‌ల ద్వారా డబ్బు పంపవద్దు. ముప్పు ఉన్నప్పుడు ముందుగా సురక్షిత ప్రదేశానికి వెళ్లి వెంటనే పోలీసులను సంప్రదించండి. ఇప్పటికే డబ్బు పంపి ఉంటే, వెంటనే మీ బ్యాంకుకు, పోలీసులకు తెలియజేయండి. యూపీఐ లావాదేవీ ఐడీలు, స్క్రీన్‌షాట్లు, ఫోన్ నంబర్లు, సందేశాలు, కాల్ లాగ్‌లు భద్రపరచండి. ఘటన జరిగిన సమయం, ప్రదేశం, వ్యక్తుల వివరాలు పోలీసులకు అందించండి. ఇలాంటి ఘటన ఎదురైతే సంకోచించకుండా వెంటనే ఫిర్యాదు చేయండి. ఈ కేసుకు సంబంధించి సమాచారం ఉన్నవారు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు.

మల్లన్నసాగర్ – ఒక డ్యాం

కథ కాదు,తెలంగాణ బతుకు కథ..,,!

ఆర్టికల్ .. పి ఎస్ ఆర్ చౌదరి







నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 27: మల్లన్నసాగర్ అంటే ఇప్పుడు తెలంగాణలో అందరి నోటా ఒకే మాట. ఒకప్పుడు తాగునీటి ఆశగా, సాగునీటి వరంగా చూసిన ఈ రిజర్వాయర్, ఇప్పుడు సిస్మిక్ రిపోర్ట్, 9,800 కోట్ల లెక్కలు, లీకేజీ, బ్లాస్టింగ్ ఆరోపణలతో రాద్ధాంతంగా మారింది.

అసలు మల్లన్నసాగర్ అంటే ఏంటి? ఎప్పుడు పుట్టింది? ఎవరు కట్టారు? ఎంత ఖర్చు అయింది? సిస్మిక్ రిపోర్ట్ లో ఏముంది? పైన, కింద ఉన్న ప్రాజెక్టులకు దీనికి ఏం సంబంధం? రైతులు ఎందుకు నష్టపోతున్నారు? కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు, కవిత, రేవంత్ రెడ్డి ఎవరు ఏం తప్పు చేశారు? కేంద్రం ఏం చేస్తోంది? ప్రజలు నిజాన్ని ఎలా తెలుసుకోవాలి? – అన్నీ ఈ ఒక్క ఆర్టికల్ లో.

1. మల్లన్నసాగర్ పుట్టుక

మల్లన్నసాగర్ సిద్దిపేట జిల్లా, కొండపాక మండలం, తొగుట – తిప్పారం మధ్య ఉంది. పూర్తి పేరు శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్. ఇది కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అతిపెద్ద రిజర్వాయర్.

2016 లో మొదట 1.5 ఎవీజ సామర్థ్యంతో అనుకున్నారు. తర్వాత దాన్ని 50 ఎవీజ కి పెంచారు. దాని కింద 10.3 లక్షల ఎకరాల ఆయకట్టు, హైదరాబాద్ తాగునీరు లక్ష్యంగా పెట్టారు.

అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో, నీటిపారుదల మంత్రిగా హరీష్ రావు ఈ ప్రాజెక్టును ముందుండి నడిపించారు. 2017 అక్టోబర్ లో నిర్మాణం మొదలై, 2020 ఫిబ్రవరిలో ప్రారంభించినట్లు ప్రకటించారు. దీని కోసం 20,079 ఎకరాలు, 14 గ్రామాలు ప్రభావితమయ్యాయి. 8 గ్రామాలు పూర్తిగా మునిగిపోయాయి.

2. మల్లన్నసాగర్ బడ్జెట్ కథ – 6,000 కోట్లు ఎలా 9,800 కోట్లు అయింది?

ప్రజల తరపున మనం అడుగుతున్న మొదటి ప్రశ్న ఇదే.

మొదట 1.5 ఎవీజ కి రూ. 1,864 కోట్లు. 50 ఎవీజ కి పెంచాక రూ. 9,200 కోట్లు / రూ. 9,800 కోట్లు అయింది. మధ్యలో ఒకసారి రూ. 7,500 కోట్లకు తగ్గించారు.

ప్రభుత్వం చెప్పిన కారణం – రిజర్వాయర్ సైజు 33 రెట్లు పెరిగింది, భూసేకరణ, మట్టి పని, కట్ట ఎత్తు, పంప్ హౌస్ లు, కాలువలు అన్నీ పెరిగాయి.

మనం అడుగుతున్నది – "సైజు పెరిగింది నిజమే, కానీ పెరిగిన డబ్బు ఎక్కడికి పోయింది? లెక్క చూపించండి" అని. "డబ్బులు తినేశారు" అనేది ఆరోపణ. ఇది ఇంకా విచారణలో నిరూపణ కాలేదు. జూ+ కూడా అంచనాల పెంపులో లోపాలు ఉన్నాయని చెప్పింది, కానీ దొంగతనం జరిగిందని తేల్చలేదు.

3. మల్లన్నసాగర్ సిస్మిక్ రిపోర్ట్ – దాచిన నిజం ఏంటి?

సిస్మిక్ రిపోర్ట్ అంటే – "ఈ చోట భూకంపం వచ్చే ఛాన్స్ ఉందా? వస్తే డ్యాం తట్టుకుంటుందా?" అని ముందే చెక్ చేసే రిపోర్ట్.

2016 ఆగస్టు: సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ – "ముందు చీ+=× తో సిస్మిక్ స్టడీ చేయించండి" అని చెప్పింది.

2017 డిసెంబర్: రిపోర్ట్ కోసం ఆగకుండా కాంట్రాక్ట్ ఇచ్చేశారు. డెడ్ లైన్ డిసెంబర్ 2020.

2018 మార్చి: చీ+=× ప్రాథమిక రిపోర్ట్ – "భూమి కింద చాలా లోతు వరకు నిలువునా చీలిక ఉంది. రాళ్లు బాగా పగిలిపోయి, నలిగిపోయి ఉన్నాయి. ఇంకా 3 చోట్ల షియర్ లక్షణాలు ఉన్నాయి. డీటెయిల్డ్ సర్వే చేయండి" అని చెప్పింది.

2018 – 2020: ఆ హెచ్చరికను పట్టించుకోలేదు. కెమికల్ ట్రీట్మెంట్ / గ్రౌటింగ్ పూర్తిగా చేశారా అనేదానికి స్పష్టమైన రిపోర్ట్ లేదు. జఔ=ూ పూణే, ××ు రూర్కీ తో మళ్ళీ చెక్ చేయించారనడానికి ఆధారం లేదు. డ్యాం పగిలితే ప్రజలను ఎలా కాపాడాలో చెప్పే జుఎవతీస్త్రవఅఎఎ ూాష్ఆశీఅ ూశ్రీఖఅ తయారు చేయలేదు.

2020 డిసెంబర్: చీ+=× మళ్ళీ – "1983 లో మేడ్చల్ లో 4.9 భూకంపం వచ్చింది, దాని కేంద్రం ఇక్కడికి కేవలం 20 కి.మీ దూరమే. 5 తీవ్రత వస్తే నష్టం జరుగుతుంది" అని హెచ్చరించింది.

2024 జనవరి: జూ+ 218 పేజీల రిపోర్ట్ అసెంబ్లీలో పెట్టాక ఈ విషయం బయటకు వచ్చింది. "స్టడీ పూర్తి అయ్యే వరకు, జూ్రూ వచ్చే వరకు రిజర్వాయర్ ని పూర్తిగా నింపొద్దు" అని జూ+ చెప్పింది. అందుకే 50 ఎవీజ సామర్థ్యం ఉన్నా, 2022 నాటికి కేవలం 10.6 ఎవీజ మాత్రమే నింపారు. దాని మీదే చీ+ు సుమోటో కేసు తీసుకుంది.

2025 ఆగస్టు: చీ+ు ఒత్తిడితో చీ+=× కి 5 ఏళ్ళ సిస్మిక్ మానిటరింగ్, జఔ=ూ కి జూ్రూ పని అప్పగించారు. అంటే హెచ్చరిక వచ్చి 7 ఏళ్ళ తర్వాత చర్య మొదలైంది.

4. మల్లన్నసాగర్ కి పైన ఉన్న ప్రాజెక్టులు – దీనికి నీరు ఎక్కడి నుండి వస్తుంది?

మల్లన్నసాగర్ ఒంటరిది కాదు. ఇది ఒక గొలుసులో మధ్య లింక్.

పైన: మేడిగడ్డ –గ అన్నారం –గ సుందిళ్ళ –గ ఎల్లంపల్లి –గ మిడ్ మానేర్ –గ లోయర్ మానేర్ –గ అన్నపూర్ణ –గ రంగనాయక సాగర్ –గ మల్లన్నసాగర్

మేడిగడ్డ కుంగితే మల్లన్నసాగర్ కి నీరు రాదు. అన్నారం, సుందిళ్ళ ఆగితే నీరు మధ్యలోనే ఆగిపోతుంది. రంగనాయక సాగర్ నుండి పంప్ చేస్తేనే మల్లన్నసాగర్ నిండుతుంది.

5. మల్లన్నసాగర్ వల్ల కింద ఉన్న ప్రాజెక్టులు – ఇక్కడి నుండి నీరు ఎక్కడికి వెళ్తుంది?

కింద: మల్లన్నసాగర్ –గ కొండపోచమ్మ సాగర్ –గ బస్వాపూర్ –గ గంధమల్ల –గ మూసీ / హైదరాబాద్

మల్లన్నసాగర్ నిండితేనే కొండపోచమ్మ నిండుతుంది. కొండపోచమ్మ నిండితేనే బస్వాపూర్, గంధమల్ల నిండుతాయి. తిప్పారం పంప్ హౌస్ ద్వారా హైదరాబాద్ కి గోదావరి తాగునీరు వెళ్తుంది. మల్లన్నసాగర్ నుండి మూసీకి నీరు వదలాలని ప్రస్తుత ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది.

ఒక్క మాటలో – పైన ఒక్క లింక్ తెగితే మల్లన్నసాగర్ నిండదు. మల్లన్నసాగర్ తెగితే కింద ఉన్న 5 ప్రాజెక్టులు నిండవు.

6. మల్లన్నసాగర్ వల్ల ప్రజలు, రైతులు ఎందుకు ఎఫెక్ట్ అవుతున్నారు?

1. రైతులు: 10.3 లక్షల ఎకరాల ఆయకట్టు. నీరు రాకపోతే పంట ఎండిపోతుంది.

2. ప్రజలు: సిద్దిపేట, గజ్వేల్, భువనగిరి గ్రామాలకు, హైదరాబాద్ కి తాగునీరు ఈ గొలుసు నుండే.

3. కింద ఉన్న గ్రామాలు: తొగుట, కొండపాక, కుకునూరుపల్లి, తిప్పారం ప్రజలు "డ్యాం సేఫ్ ఆ? లీకేజీ వస్తోందా?" అని భయంతో బతుకుతున్నారు. జూ్రూ లేకపోవడం వల్ల ఈ భయం పెరిగింది.

4. భూమి ఇచ్చిన రైతులు: "నీరు వస్తుందని భూమి ఇచ్చాను, ఇప్పుడు నీరు కూడా రావట్లేదు" అని బాధపడుతున్నారు.

5. బ్లాస్టింగ్ బాధితులు: తిప్పారం దగ్గర పంప్ హౌస్ కోసం చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళకు పగుళ్ళు వస్తున్నాయని గ్రామస్తులు చెప్తున్నారు. అధికారులు "నియంత్రిత బ్లాస్టింగ్, ప్రమాదం లేదు" అంటున్నారు.

7. బాధితుల గొంతు – నాయకుల మాటలు కాదు, ప్రజల బాధ వినండి

ఇదే ఈ ఆర్టికల్ లో అత్యంత ముఖ్యమైన భాగం. నాయకులు టీవీల్లో గొడవ పడుతున్నారు, కానీ బాధపడుతోంది మాత్రం ఈ ప్రజలే.

ఒక భూమి ఇచ్చిన రైతు మాట: "నా భూమి పోయింది. ఇల్లు పోయింది. ఊరు పోయింది. నీరు వస్తుందని, నా పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని భూమి ఇచ్చాను. ఇప్పుడు నాకే నీరు లేదు. నా పొలం ఎండిపోయింది. నాకు సమాధానం ఎవరు చెప్తారు?"

తిప్పారం దగ్గర బ్లాస్టింగ్ బాధితురాలి మాట: "రోజూ బాంబు పేలినట్టు శబ్దం. ఇంటి గోడలకు పగుళ్ళు వచ్చాయి. పిల్లలు భయంతో ఉలిక్కిపడి లేస్తున్నారు. మేము అడిగితే 'ప్రాజెక్టు కోసమే' అంటున్నారు. మా ప్రాణాలకు ఏమైనా అయితే ఎవరు బాధ్యత?"

మల్లన్నసాగర్ కింద ఉన్న గ్రామంలో ఒక తల్లి మాట: "రాత్రి వర్షం వస్తే నిద్ర పట్టదు. డ్యాం గురించి, లీకేజీ గురించి టీవీలో వింటుంటే భయంగా ఉంది. డ్యాం కి ఏదైనా అయితే మమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్తారు? ఆ ప్లాన్ ఎక్కడ ఉంది? మాకు ఎవరూ చెప్పట్లేదు."

ఇదే అసలు నిజం. నాయకుల గొడవలో ఈ మూడు గొంతులు ఎవరూ వినట్లేదు. ఆర్టికల్ అంటే నాయకుల మాటలు కాదు, ఈ గొంతులను ప్రజల ముందు పెట్టడమే.

8. మల్లన్నసాగర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేసింది?

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2 ఏళ్ళు దాటింది. ప్రభుత్వం చెప్తున్నది – "కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ కమిషన్ వేశాం, అసెంబ్లీలో చర్చ పెట్టాం, చీ+ు ద్వారా చీ+=× మానిటరింగ్ మొదలు పెట్టాం" అని.

ఆలస్యానికి కారణాలు – జూ+ రిపోర్ట్ ఆధారంగా నేరుగా కేసు పెట్టలేరు, చీ+=× ఫైనల్ రిపోర్ట్ కావాలి. మల్లన్నసాగర్ ని ఒక్కసారిగా మూసేస్తే లక్షల ఎకరాలకు నీరు ఆగిపోతుంది. చీ+ు లో కేసు ఉండటంతో ప్రభుత్వం నేరుగా తీర్పు చెప్పలేదు.

మనం అడుగుతున్నది – "కమిషన్ పేరుతో కాలయాపన ఎందుకు? మేడిగడ్డకే పరిమితం చేశారు, మల్లన్నసాగర్ మీద క్రిమినల్ చర్య లేదు. రేవంత్ రెడ్డి, హరీష్ రావు కలిసి ఈ విషయాన్ని తొక్కిపెడుతున్నారా?" అని. ఇది ఆరోపణ. జూ+ రిపోర్ట్ వచ్చి ఏడాదిన్నర తర్వాత 2025 ఆగస్టులో మానిటరింగ్ ఇవ్వడం ఆలస్యమే అనేది వాస్తవం.

9. మల్లన్నసాగర్ మీద నేతల తప్పులు ఏంటి?

కెసిఆర్: "కాళేశ్వరం నా కల" అని చెప్తున్నారు, కానీ సిస్మిక్ రిపోర్ట్ మీద, అంచనాల పెంపు మీద నేరుగా వివరణ ఇవ్వలేదు.

కెటిఆర్: "కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరాన్ని కావాలని చెడగొడుతోంది" అని అంటున్నారు. కానీ 2018 చీ+=× హెచ్చరికను అప్పుడు ఎందుకు పట్టించుకోలేదు అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం లేదు.

హరీష్ రావు: ఇప్పుడు "మల్లన్నసాగర్ పక్కన 150 మీటర్లలో అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారు, సీపేజీ వస్తోంది" అని అంటున్నారు. ఇది నిజమైతే ఆపాలి. కానీ అప్పట్లో మంత్రిగా ఉన్నప్పుడు 2018 రిపోర్ట్ ని ఎందుకు పట్టించుకోలేదు, కెమికల్ ట్రీట్మెంట్ పూర్తి చేశారా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంది.

కవిత: ఇప్పుడు చేతిలో సిస్మిక్ రిపోర్ట్ పట్టుకుని నిజాలు అడుగుతున్నారు. ఇది మంచిదే. కానీ "ఇన్నాళ్ళు ఎందుకు మాట్లాడలేదు? అప్పుడు పార్టీలో ఉండి ఎందుకు ప్రశ్నించలేదు?" అనే ప్రశ్న ప్రజలు అడుగుతున్నారు.

సిఎం రేవంత్ రెడ్డి: "విచారణ చేస్తున్నాం, తప్పు చేసిన వారిని వదలం" అంటున్నారు. ఇది సరైన మాటే. కానీ ఆచరణలో ఆలస్యం వల్ల "పక్షపాతం చూపుతున్నారా? లేక రాజకీయంగా వాడుకుంటున్నారా?" అనే అనుమానం వస్తోంది. నిష్పక్షపాతంగా ఉంటే చీ+=× ఫైనల్ రిపోర్ట్ ని బహిరంగంగా పెట్టి, బాధ్యులపై చర్య తీసుకోవాలి.

10. మల్లన్నసాగర్ లో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఏంటి?

జూ+ కేంద్ర సంస్థ, చీ+=× కేంద్ర సంస్థ (జూ×=). డ్యాం సేఫ్టీ యాక్ట్ ప్రకారం కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ కూడా పర్యవేక్షించాలి. కానీ కేంద్రం ఇప్పటి వరకు మల్లన్నసాగర్ మీద నేరుగా జోక్యం చేసుకోలేదు. కేంద్రం, రాష్ట్రం ఇద్దరూ "ఇది మా పని కాదు" అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

11. ప్రజలు నిజాన్ని ఎలా గ్రహించాలి?



1. ఎవరి మాటను గుడ్డిగా నమ్మొద్దు. ముగ్గురూ రాజకీయ నాయకులు.

2. పత్రాలను అడగండి – చీ+=× ఫైనల్ రిపోర్ట్ ఎక్కడ? జూ+ రిపోర్ట్ ఏం చెప్పింది? చీ+ు ఏం ఆదేశించింది?

3. ప్రశ్న ఒక్కటే – "డ్యాం సేఫ్ ఆ? కాదా? సేఫ్ అయితే రిపోర్ట్ చూపించండి, కాకపోతే జూ్రూ ఏది?"

4. గొలుసును గుర్తుంచుకోండి – పైన మేడిగడ్డ దెబ్బతింటే మల్లన్నసాగర్ నిండదు. మల్లన్నసాగర్ నిండకపోతే కింద కొండపోచమ్మ, బస్వాపూర్, గంధమల్ల నిండవు. అవి నిండకపోతే రైతుకు పంట నీరు లేదు, ప్రజలకు తాగునీరు లేదు.

12. ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయాలి? – ప్రజల 5 డిమాండ్లు

ఈ ఆర్టికల్ కేవలం తప్పులు చెప్పి ఆపేయడం కోసం కాదు. ప్రజలుగా మనం అడిగేది ఇదే:

1. చీ+=× ఫైనల్ రిపోర్ట్ ని బహిరంగంగా పెట్టాలి:

డ్యాం సేఫ్ ఆ కాదా అనేది రహస్యం కాదు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన రిపోర్ట్ ని వెంటనే అసెంబ్లీలో, వెబ్ సైట్ లో పెట్టాలి.

2. జుఎవతీస్త్రవఅఎఎ ూాష్ఆశీఅ ూశ్రీఖఅ ని వెంటనే విడుదల చేయాలి:

డ్యాం కి ఏదైనా అయితే, కింద ఉన్న తొగుట, కొండపాక, తిప్పారం ప్రజలను ఎక్కడికి తరలించాలి? ఎలా కాపాడాలి? ఈ ప్లాన్ లేకుండా ఒక్క రోజు కూడా ఉండకూడదు.

3. బ్లాస్టింగ్ మీద స్వతంత్ర విచారణ జరపాలి:

తిప్పారం దగ్గర బ్లాస్టింగ్ వల్ల కట్టకు, ఇళ్ళకు నష్టం జరుగుతోందా? అధికారులతో కాదు, ××ు, చీ+=× లాంటి స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలి. నిజమైతే బ్లాస్టింగ్ ఆపాలి.

4. భూమి ఇచ్చిన రైతులకు పరిహారం, నీరు – రెండూ ఇవ్వాలి:

భూమి ఇచ్చిన వాడికి నీరు ఇవ్వకపోతే అది అన్యాయం. పరిహారం పూర్తిగా ఇవ్వాలి, ఆయకట్టుకు నీరు ఇవ్వాలి. రెండూ జరగాలి.

5. తప్పు చేసిన వారి మీద చర్య తీసుకోవాలి – పార్టీ చూడకుండా:

తప్పు దీ=ూ చేసినా, కాంగ్రెస్ చేసినా, అధికారి చేసినా – ఒకే న్యాయం ఉండాలి. కమిషన్ రిపోర్ట్ ని పక్కన పెట్టకుండా, బాధ్యులపై చర్య తీసుకోవాలి.

ముగింపు: మల్లన్నసాగర్ వివాదం కేవలం కవిత జం హరీష్ రావు గొడవ కాదు. ఇది 2016 లో మొదలైన సాంకేతిక నిర్లక్ష్యం, 2018 లో హెచ్చరించినా పట్టించుకోకపోవడం, 2024 లో బయటపడ్డ జూ+ నిజాలు, 2025 వరకు ఆలస్యమైన చర్యలు, పైన – కింద ఉన్న 10 ప్రాజెక్టుల గొలుసు, లక్షల మంది బతుకుల గొడవ – అన్నీ కలిపిన కథ.డ్యాం సేఫ్ గా ఉండాలి, రైతుకు నీరు రావాలి, ప్రజల ప్రాణాలకు రక్షణ ఉండాలి. అదే నాకు కావాలి.

ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం, రోజువారీ ప్రయాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, నవంబర్ 27, 2026: సైబరాబాద్ మూవ్స్ 2026 కార్యక్రమంలో రెండవ రోజు, రైడుర్గ్‌లోని టీ–హబ్‌లో నిర్వహించిన సమావేశాల్లో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం, రోజువారీ ప్రయాణాలను సులభతరం చేయడం, సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే మరియు స్థిరమైన రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడంపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు, రవాణా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రణాళిక నిపుణులు, ప్రజారోగ్య నిపుణులు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మరియు ఇతర భాగస్వాములు పాల్గొని పట్టణ రవాణా సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలపై చర్చించారు.

ప్రజా రవాణాపై కీలక ప్రకటనలు

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఖూ మాట్లాడుతూ, ప్రజా రవాణా వినియోగాన్ని పెంచడంతో పాటు ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు లికాంట్రా–ఫ్లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (దీ=ూ)లిను వారం రోజుల్లో అమలు చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=జ) జేఎన్‌టీయూ (జీచీఖ) నుంచి రాయదుర్గ్ వరకు కాంట్రా–ఫ్లో దీ=ూ సేవలను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. ఈ సేవల ద్వారా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడంతో పాటు కేపీహెచ్‌బీ (ఖూనదీ), హైటెక్ సిటీ మరియు రాయదుర్గ్ మెట్రో స్టేషన్లకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనున్నారు. అలాగే, రాబోయే రెండేళ్లలో సైబరాబాద్ ప్రాంతంలో బస్సుల సంఖ్యను 510 బస్సులకు పెంచాలని TGSRTC ప్రణాళికలు వెల్లడించింది. ఇందులో 450 ఏసీ బస్సులు, 60 మినీ బస్సులు ఉంటాయి. ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక =జ బస్సు సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. **Ravi Kiran, IFS,** కమిషనర్, **ESD, ITEÊC** మాట్లాడుతూ, మల్టీమోడల్ రవాణా అనుసంధానాన్ని సాధ్యం చేయడానికి వీమీూ తన డేటాను ూజూవఅ ణఝ్ఝు ువశ్రీఖఅస్త్రుఅఖుతో పంచుకోనున్నట్లు తెలిపారు. దీనివల్ల ప్రయాణికులకు రోజువారీ ప్రజా రవాణా మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

స్థిరమైన రవాణా వ్యవస్థలో మీడియా పాత్ర

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజన, ×ూూ మాట్లాడుతూ, పట్టణ రవాణాపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో, స్థిరమైన ప్రయాణ విధానాలను ప్రోత్సహించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా కథనాలు ప్రజలను వ్యక్తిగత వాహనాల వినియోగం నుంచి ప్రజా రవాణా వైపు మళ్లించడంలో సహాయపడతాయని ఆమె పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఖూ మాట్లాడుతూ, రహదారి భద్రత మరియు పట్టణ రవాణా మెరుగుదలకు ప్రజల ప్రవర్తనలో మార్పు ఎంతో అవసరమని తెలిపారు. బాధ్యతాయుతమైన రహదారి వినియోగాన్ని ప్రోత్సహించడంలో, ప్రభుత్వ శాఖలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడంలో మీడియా ముఖ్యమైన పాత్ర పోషించాలని కోరారు.

ఇతర ముఖ్యమైన అంశాలు

జూనియర్ అర్బన్ ప్లానర్స్ రౌండ్‌టేబుల్:లి సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే రహదారులు మరియు మెరుగైన రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించారు.



ప్రజా రవాణా వ్యవస్థలో మార్పులు: ప్రజా రవాణా సామర్థ్యం, కనెక్టివిటీ మరియు వివిధ రవాణా మార్గాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై చర్చించారు.

రోడ్డు నెట్‌వర్క్ అభివృద్ధి:లి ఔ=× ×అఎఱు జజూ మాధవ్ పై మాట్లాడుతూ, దీర్ఘకాలిక రహదారి ప్రణాళిక, అనుసంధాన రహదారుల అభివృద్ధి మరియు సమన్వయంతో కూడిన పెట్టుబడుల ప్రాముఖ్యతను వివరించారు.

ట్రాఫిక్, వాయు కాలుష్యం –– ప్రజారోగ్యం: ట్రాఫిక్ రద్దీ మరియు వాయు కాలుష్యం ముఖ్యంగా పిల్లలు మరియు ఇతర బలహీన వర్గాల శారీరక, మానసిక ఆరోగ్యంపై చూపుతున్న ప్రభావాలను వైద్యులు, ప్రజారోగ్య నిపుణులు వివరించారు.

సురక్షిత పాఠశాల పరిసరాలు:లి పాఠశాలల పరిసరాల్లో సురక్షిత రహదారుల రూపకల్పన, మెరుగైన ట్రాఫిక్ నియంత్రణ, చివరి మైలు కనెక్టివిటీ మరియు వాయు నాణ్యత సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని వివరించారు.

సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం: ట్రాఫిక్ నిబంధనలు, జరిమానాలకు సంబంధించి సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారంపై చర్చించారు. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించుకోవాలని ప్రజలకు సూచించారు.

– సైబరాబాద్ మూవ్స్ 2026 గురించి

సైబరాబాద్ మూవ్స్ 2026 అనేది వినూత్నమైన, సమగ్ర రవాణా అనుభవ వేదిక. సైబరాబాద్ భవిష్యత్తు రవాణా వ్యవస్థను సమష్టిగా రూపొందించేందుకు ప్రభుత్వ శాఖలు, పరిశ్రమల ప్రతినిధులు, రవాణా సంస్థలు, పట్టణ ప్రణాళిక నిపుణులు మరియు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. ఈ మూడు రోజుల కార్యక్రమం లినవంబర్ 26 నుంచి 28 వరకు రైడుర్గ్‌లోని టీ–హబ్‌లోలి నిర్వహించబడుతోంది. తెలంగాణ ప్రభుత్వం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ూజూజ), షిఫ్ట్ ట్రాన్స్పోర్ట్ తదితర భాగస్వామ్య సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. సైబరాబాద్ ప్రాంతంలో సురక్షితమైన, సమ్మిళితమైన, అందరికీ అందుబాటులో ఉండే మరియు పర్యావరణహితమైన రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.



Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.

మన లోక్ సభ సీట్లు 50% పెరుగుతాయా? - నిజం ఏంటి? పిఎస్ఆర్ చౌదరి

నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 27,2026: ఢిల్లీ నుండి వచ్చిన బ్రేకింగ్ న్యూస్ నిజమే. కానీ పూర్తి నిజం ఏంటో ప్రజలు తెలుసుకోవాలి. కేంద్ర కేబినెట్ ఆమోదించింది నిజం. కానీ ఇంకా చట్టం కాలేదు. కేబినెట్ ఆమోదం అంటే ప్రభుత్వం "మేము ఈ బిల్లును పార్లమెంట్ లో పెడతాం" అని నిర్ణయించడం మాత్రమే. పార్లమెంట్ లో పాస్ అయితేనే చట్టం అవుతుంది.

1. కేబినెట్ ఏం ఆమోదించింది?

1. లోక్ సభ సీట్లను 50% పెంచడం.

2. పెంచిన సీట్ల సంఖ్యను 2051 వరకు, అంటే 25 ఏళ్ల పాటు కొనసాగించడం.

3. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించడం.

ఇప్పుడు లోక్ సభలో 543 సీట్లు ఉన్నాయి. 50% పెరిగితే 815 నుండి 850 వరకు అవుతాయి.

2. ఎందుకు 50% పెంచుతున్నారు?

అసలు సమస్య డీలిమిటేషన్. జనాభా లెక్కల ప్రకారం సీట్లు మారిస్తే ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరుగుతాయి, దక్షిణాది రాష్ట్రాలకు తగ్గుతాయి. జనాభా నియంత్రణలో సక్సెస్ అయిన దక్షిణాది రాష్ట్రాలు "మేము మంచి చేస్తే మాకే శిక్షా?" అని అడుగుతున్నాయి. అందుకే కేంద్రం కొత్త ఫార్ములా తెచ్చింది. జనాభా లెక్కన కాదు, ప్రతి రాష్ట్రానికి ఉన్న సీట్లను సమానంగా 50% పెంచుతాం. అప్పుడు ఏ రాష్ట్రానికి నష్టం ఉండదు, ఏ రాష్ట్రం వాటా తగ్గదు.

3. 2051 వరకు ఫ్రీజ్ అంటే ఏంటి?

ఇప్పుడు రాష్ట్రాల మధ్య ఉన్న సీట్ల వాటా 25 ఏళ్ల పాటు మారదు. అంటే ఆంధ్రప్రదేశ్ కి ఇప్పుడు ఉన్న వాటా, తెలంగాణకు ఉన్న వాటా, తమిళనాడుకు ఉన్న వాటా - ఇవన్నీ 2051 వరకు అలాగే ఉంటాయి. కేవలం సంఖ్య మాత్రమే పెరుగుతుంది.

4. మహిళా రిజర్వేషన్ కి దీనికి ఏం సంబంధం?

33% మహిళా రిజర్వేషన్ చట్టం ఇప్పటికే ఉంది. కానీ డీలిమిటేషన్ జరగనిదే అది అమలు కాదు. సీట్లు పెరిగితే, కొత్తగా గీసే నియోజకవర్గాల్లో మహిళలకు 33% సీట్లు ఇవ్వడం సులభం అవుతుంది. 2029 ఎన్నికల నాటికి అమలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.

5. తెలుగు రాష్ట్రాలకు ఏం వస్తుంది?

ఫైనల్ లెక్క బిల్లులోనే వస్తుంది. కానీ 50% ఫార్ములా ప్రకారం అంచనా ఇది:

ఆంధ్రప్రదేశ్: 25 సీట్లు -గ సుమారు 37-38 సీట్లు

తెలంగాణ: 17 సీట్లు -గ సుమారు 25-26 సీట్లు

అంటే మన తెలుగు రాష్ట్రాల్లో ఎంపీల సంఖ్య పెరుగుతుంది. మన గొంతు ఢిల్లీలో ఇంకా గట్టిగా వినిపిస్తుంది.

6. ఇప్పుడు ఏం జరుగుతుంది?

నవంబర్ 30 నుండి పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఉంది. లోక్ సభ నవంబర్ 30న, రాజ్యసభ డిసెంబర్ 2న కలుస్తాయి.

ఇది రాజ్యాంగ సవరణ బిల్లు కాబట్టి రెండు సభల్లో 2/3 మెజారిటీ కావాలి. ఏప్రిల్ లో ఇదే బిల్లు లోక్ సభలో ఫెయిల్ అయింది. ఈసారి పాస్ అవుతుందా, లేదా అనేది విపక్షాలు ఏం చేస్తాయనే దాని మీద ఆధారపడి ఉంటుంది.

7. ప్రజలుగా మనం ఏం అడగాలి?

1. సీట్లు పెంచడం మంచిదే, కానీ నియోజకవర్గాలను ఎలా విభజిస్తారు? ఆ విభజన పారదర్శకంగా ఉంటుందా?

2. మహిళా రిజర్వేషన్ నిజంగా 2029లో అమలవుతుందా? లేక మళ్ళీ వాయిదా పడుతుందా?

3. దక్షిణాది రాష్ట్రాల వాటాకు 2051 వరకు నిజంగా రక్షణ ఉంటుందా? అది చట్టంలో స్పష్టంగా రాస్తారా?

4. సీట్లు పెరిగితే ఖర్చు పెరుగుతుంది. ఆ ఖర్చు ప్రజలకు ఉపయోగపడుతుందా?

ముగింపు: ఇది నిజమైన బ్రేకింగ్ న్యూస్. కానీ ఇది ఇంకా ఫైనల్ కాదు. కేబినెట్ ఆమోదించింది, పార్లమెంట్ ఆమోదించాలి. పార్లమెంట్ ఆమోదిస్తేనే ఇది చట్టం అవుతుంది. సీట్లు పెరగడం కాదు ముఖ్యం, ప్రజల గొంతు బలపడడం ముఖ్యం. ఆంధ్ర, తెలంగాణ ప్రజలకు ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని రాజకీయాలకు కాకుండా ప్రజల అభివృద్ధికి వాడాలి.

వారం రోజుల్లోనే కాంట్రా ఫ్లో బీఆర్‌టీఎస్ అమలుకు సన్నాహాలు

సైబరాబాద్‌కు 510 అదనపు బస్సులు.. ప్రజా రవాణా బలోపేతమే లక్ష్యం: సిపి డా. ఎం. రమేష్

నిజం న్యూస్ హైదరాబాద్,నవంబర్ 27, 2026: ప్రజా రవాణా వినియోగాన్ని పెంచి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా కాంట్రా-ఫ్లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (దీ=ూ)ను వారం రోజుల్లోనే అమలు చేయాలని యోచిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ శుక్రవారం ప్రకటించారు. రాయదుర్గంలోని టి-హబ్ (ు-ఎబఎ) వేదికగా జరుగుతున్న 'సైబరాబాద్ మూవ్స్ 2026' రెండో రోజు సదస్సులో ఆయన మాట్లాడుతూ.. సైబరాబాద్‌లో ప్రజా రవాణా వినియోగాన్ని పెంచి, రద్దీని తగ్గించే ఆచరణాత్మక పరిష్కారాల అన్వేషణలో ఇది కీలక అడుగని వెల్లడించారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) నుంచి రాయదుర్గం వరకు కాంట్రా-ఫ్లో బీఆర్‌టీఎస్ సేవలను ప్రవేశపెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ) ప్రణాళిక రూపొందించింది. రద్దీ



వేళల్లో ట్రాఫిక్ స్తంభనను అధిగమించి, కేపీహెచ్‌బీ, హైటెక్ సిటీ, రాయదుర్గం మెట్రో స్టేషన్లకు అనుసంధానాన్ని మెరుగుపరచడం ఈ ప్రతిపాదిత సేవ లక్ష్యం. రాబోయే రెండేళ్లలో 450 ఏసీ బస్సులు, 60 మినీ బస్సులతో కలిపి 510 బస్సులను సైబరాబాద్‌కు అదనంగా సమకూర్చడంతో పాటు ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడిపే ప్రణాళికలను టీజీఎస్ఆర్టీసీ వివరించింది. బహుళ రవాణా వ్యవస్థల సమీకరణ కోసం ఎంఎంటీఎస్ తన సమాచారాన్ని ఓపెన్ డేటా తెలంగాణతో పంచుకోనుందని ఈఎస్‌డీ, ఐటీఈ&సీ కమిషనర్ రవి కిరణ్, ఐఎఫ్ఎస్ తెలిపారు. ప్రవర్తనలో మార్పు తీసుకురావడం రహదారి భద్రతకు, నగర రవాణా మెరుగుదలకు అత్యావశ్యకమని సీపీ ఉద్ఘాటించారు. ప్రయాణికుల్లో బాధ్యతాయుత ప్రవర్తనను ప్రోత్సహించడంలోనూ, రహదారులను సురక్షితం చేసేందుకు కృషి చేస్తున్న శాఖలపై ప్రజల్లో విశ్వాసాన్ని, విశ్వసనీయతను పెంపొందించడంలోనూ మీడియా కీలకపాత్ర పోషించగలదని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత కారు ఇప్పటికీ ఆకాంక్షగానే కొనసాగుతున్నప్పటికీ, బాధ్యతాయుత మీడియా కథనాలు ప్రజా రవాణాను సైతం అంతే ఆకర్షణీయమైన ఎంపికగా మలచేందుకు దోహదపడగలవని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్ స్పష్టం చేశారు. 'సేఫ్ యాక్సెస్ టు స్కూల్స్ అండ్ స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్' చర్చా వేదికలో డా. సృజన, డా. రమేష్, సైబరాబాద్ పోలీస్ అదనపు డిప్యూటీ కమిషనర్ జి. హనుమంతరావు సైబరాబాద్ నలుమూలల నుంచి వచ్చిన పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. వాహనాల భాగస్వామ్య ప్రయాణం (కార్‌పూలింగ్), సురక్షిత వాహన చోదక పద్ధతులు, వ్యక్తిగత వాహనాలకు బదులుగా ప్రజా రవాణాను అధికంగా వినియోగించడాన్ని విద్యార్థులు ప్రతిపాదించారు. వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవతో కృషి చేస్తుందని ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. రాయదుర్గంలోని టి-హబ్ వేదికగా నవంబర్ 26 నుండి 28 వరకు జరుగుతున్న 'సైబరాబాద్ మూవ్స్ 2026' (జఎఎవఝీఘఎ వీశీజవం 2026) సదస్సు, తెలంగాణ ప్రభుత్వం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీసులు, ఎస్‌సీఎస్‌సీ (ూజూజ), షిఫ్ట్ ట్రాన్స్‌పోర్ట్ భాగస్వామ్యంతో సురక్షిత, సుస్థిర రవాణా లక్ష్యంగా కొనసాగుతోంది. ప్రజా రవాణా, ఉద్యోగాలు, విద్యకు మెరుగైన అనుసంధానం కోసం 10--30 మీటర్ల వెడల్పు గల ద్వితీయ, తృతీయ శ్రేణి రహదారుల నిర్మాణానికి పదేళ్ల స్పష్టమైన కార్యాచరణ అవసరమని డబ్ల్యూఆర్ఐ ఇండియా (ఔ=× ×అఎఱు) సీఈఓ మాధవ్ పై సూచించారు. మరోవైపు, ట్రాఫిక్, వాయు కాలుష్యం వల్ల చిన్నారులు, సున్నిత వర్గాల శారీరక, మానసిక ఆరోగ్యంపై పడుతున్న ప్రభావాన్ని వైద్య నిపుణులు వివరిస్తూ, సురక్షిత రహదారి డిజైన్, పాఠశాలల వద్ద భద్రతా చర్యలు, లాస్ట్-మైల్ కనెక్టివిటీ, వాయు నాణ్యత మరియు అనామక ఆరోగ్య డేటా వినియోగం అవసరమని పేర్కొన్నారు. అలాగే, ట్రాఫిక్ నిబంధనలు, జరిమానాలపై సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, ఏ సమాచారాన్నైనా నిర్ధారించుకున్న తర్వాతే పంచుకోవాలని రెండో రోజు చర్చా వేదిక పౌరులకు విజ్ఞప్తి చేసింది.



అండం దానం ముసుగులో అక్రమ నెట్‌వర్క్!

ఓయాసిస్ కార్పొరేట్ కార్యాలయంలో పోలీసుల సోదాలు.. ఏఆర్టీ కేంద్రాలు, మధ్యవర్తుల లింకులపై ఆరా

నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 27,2026: అండం దానం పేరుతో మహిళలను రిక్రూట్ చేసి.. ఏఆర్టీ బ్యాంకులు, ఫెర్టిలిటీ కేంద్రాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవహారంలో మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ూ-9 నిందితుడు ఎమిరిశెట్టి దుర్గాప్రసాద్‌ను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అతడి పరిచయాలు, ఆర్థిక లావాదేవీలు, ఏఆర్టీ బ్యాంకులు, ఫెర్టిలిటీ కేంద్రాలతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఓయాసిస్ కార్పొరేట్ కార్యాలయంలో సోదాలు

దర్యాప్తులో భాగంగా బేగంపేట సర్దార్ పటేల్ రోడ్డులోని సెంటర్ పాయింట్‌లో ఉన్న ఓయాసిస్ హాస్పిటల్స్ కార్పొరేట్ కార్యాలయంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సోదాల్లో ల్యాప్‌టాప్‌లు, డిజిటల్ పరికరాలు, సంస్థాగత రికార్డులు, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మహిళల రిక్రూట్‌మెంట్, రిజిస్ట్రేషన్, స్క్రీనింగ్, అండం దానం కోసం రిఫరల్‌కు సంబంధించిన వివరాలను సేకరించారు. ఆర్థిక లావాదేవీలు, సంబంధిత వ్యక్తుల పాత్రలకు సంబంధించిన పత్రాలనూ పరిశీలనకు తీసుకున్నారు.

డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ విశ్లేషణ

స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాలు, పత్రాలను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపిస్తున్నారు. నెట్‌వర్క్‌లో ఎవరెవరి పాత్ర ఉంది? మహిళలను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎవరికి రిఫర్ చేశారు? డబ్బులు ఎక్కడి నుంచి ఎక్కడికి బదిలీ అయ్యాయి? అనే అంశాలను ఆధారాలతో నిర్ధారించేందుకు దర్యాప్తు చేస్తున్నారు.

కమీషన్ల వ్యవహారంపై ఆరా

మధ్యవర్తులు, ఏఆర్టీ బ్యాంకులు, ఫెర్టిలిటీ కేంద్రాలు, ఇతర వ్యక్తుల మధ్య జరిగిన లావాదేవీలపై పోలీసులు దృష్టి సారించారు. మహిళలకు ఇచ్చిన పరిహారం, మధ్యవర్తులకు చెల్లించిన మొత్తాలు, సంస్థల ప్రతినిధులు పొందిన ఆర్థిక ప్రయోజనాలు, కమీషన్ల వ్యవహారాలపై ఆరా తీస్తున్నారు. వ్యవస్థీకృతంగా మహిళలను రిక్రూట్ చేసి రిఫర్ చేసే ఆర్థిక వ్యవస్థ నడిచిందా? అన్న కోణంలో విచారణ సాగుతోంది.

ఏఆర్టీ చట్టం ఉల్లంఘించారా?

డోనర్ రికార్డులు, రిఫరల్ వివరాలు, రిజిస్ట్రేషన్, స్క్రీనింగ్ విధానాలు, సమ్మతి పత్రాలు, వైద్య రికార్డులను పరిశీలిస్తున్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) చట్టం--2021 నిబంధనలు పాటించారా లేదా అన్నది నిర్ధారిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి మహిళలను ఆర్థిక ప్రయోజనాల పేరుతో తీసుకొచ్చారా? మభ్యపెట్టి అండం దానం చేయించారా? నకిలీ పత్రాలు సృష్టించారా? ఏజెంట్లు, మధ్యవర్తులు, సంస్థల ప్రతినిధుల పాత్ర ఏమిటి? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని మల్కాజిగిరి పోలీసుల తెలిపారు.



బెట్టింగ్ అప్పుల కోసం సొంత అమ్మమ్మ మెడలో గొలుసు చోరీ

కటకటాల పాలైన మనవడు

నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 27,2026: ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై, అప్పులు తీర్చేందుకు సొంత అమ్మమ్మ మెడలోని బంగారు గొలుసునే దొంగిలించిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు మీడియాకు వెల్లడించారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ముష్ణం వెంకటేష్ ఈ నెల 18న బోయినపల్లి మండలం కొదురుపాకలోని తన అమ్మమ్మ బొంగోని రాజవ్వ ఇంటికి వెళ్లాడు. ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయం చూసి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన బంగారు గొలుసుతో పాటు నేరానికి ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని యువతకు పోలీసులు సూచించారు.

ఏడాదిలో 165 టన్నుల బంగారం వెనక్కి తెచ్చిన ఆర్బీఐ.. భారత్ వ్యూహమేంటి?

విదేశాల్లో భద్రపరిచిన బంగారాన్ని భారత్ వేగంగా స్వదేశానికి తరలిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఏకంగా 165 టన్నుల బంగారాన్ని విదేశీ వాల్ట్‌ల నుంచి వెనక్కి తెచ్చింది. దీంతో మొత్తం బంగారం నిల్వల్లో దేశీయంగా భద్రపరిచే వాటా 65.4 శాతం నుంచి 84 శాతానికి పెరిగింది. ఏడాది క్రితం భారత్‌లో 575.82 టన్నుల బంగారం ఉండగా.. ఇప్పుడు 740.13 టన్నులకు చేరింది.

ఆరు నెలల్లోనే 60 టన్నులు

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు నెలల్లోనే ఆర్బీఐ విదేశాల్లో ఉన్న 60.08 టన్నుల బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చింది. మార్చి చివరికి దేశీయంగా 680.05 టన్నులుగా ఉన్న నిల్వలు సెప్టెంబర్ చివరికి 740.13 టన్నులకు పెరిగాయి. దీంతో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ (దీ×ూ) వద్ద ఉన్న భారత బంగారం 197.67 టన్నుల నుంచి 140.39 టన్నులకు తగ్గింది. మొత్తం బంగారం నిల్వలు మాత్రం దాదాపు స్థిరంగా 880.18 టన్నుల నుంచి 880.52 టన్నులకు చేరాయి. అంటే కొత్త కొనుగోళ్ల కంటే విదేశాల్లో ఉన్న బంగారాన్ని వెనక్కి తీసుకురావడమే ప్రధానంగా కనిపిస్తోంది.

విదేశాల్లో ఎందుకు నిల్వ చేస్తారు?

1990ల్లో విదేశీ మారక సంక్షోభ సమయంలో భారత్ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి 405 మిలియన్ డాలర్ల రుణం తీసుకుంది. 1991 నవంబర్‌లోనే రుణం తిరిగి చెల్లించినప్పటికీ.. తాకట్టు పెట్టిన బంగారాన్ని భారత్‌కు తరలించకుండా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్దే ఉంచింది. ఇలా విదేశాల్లో బంగారం నిల్వలు ఉంటే అంతర్జాతీయ చెల్లింపులు, వాణిజ్యం, స్వాప్ లావాదేవీలకు సులభంగా ఉపయోగించుకోవచ్చు. లండన్ ప్రపంచ బంగారం వ్యాపారానికి ప్రధాన కేంద్రం కావడంతో అనేక దేశాల కేంద్ర బ్యాంకులు అక్కడ నిల్వలను ఉంచుతాయి. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద సుమారు 4 లక్షల బంగారు ఇటుకలు ఉన్నట్లు సమాచారం.



బంగారాన్ని భారత్ ఎందుకు తెస్తోంది?

ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పశ్చిమ దేశాలు రష్యా విదేశీ ఆస్తులను స్తంభింపజేశాయి. ఈ పరిణామం విదేశాల్లో ఉన్న జాతీయ ఆస్తుల భద్రతపై ఇతర దేశాల్లోనూ ఆందోళనలు రేకెత్తించింది. దీంతో విదేశీ వాల్ట్‌లపై ఆధారపడటాన్ని తగ్గించి, బంగారంపై దేశీయంగా ప్రత్యక్ష నియంత్రణ పెంచుకోవడంపై భారత్,

అమ్మకానికి బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ ఆస్తులు



ప్రభుత్వరంగ ఆస్తులను ఒక్కొక్కటిగా విక్రయిస్తున్న నరేంద్ర మోదీ సర్కార్ కన్ను తాజాగా టెలికాం సంస్థలపై పడింది. ఇప్పటికే సంస్థలకు చెందిన పలు ఆస్తులను అమ్మకానికి పెట్టిన కేంద్ర సర్కార్..తాజాగా పలు నగరాల్లో ఉన్న భవంతులు, భూములు, ఆస్తులను విక్రయించేయోచనలో ఉన్నది. దీంట్లోభాగంగా బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లకు చెందిన భూములు, ఇతర ఆస్తుల విలువను నగదుగా మార్చే ప్రక్రియలో భాగంగారూ.1,300 కోట్ల విలువైన తాజా ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నగదీకరణ ద్వారా రూ.9 వేల కోట్లకు పైగా నిధులను సమీకరించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు చెందిన ఆస్తుల విక్రయ ప్రక్రియను సులభతరం చేయడంతోపాటు, ఎన్ఎల్ఎమ్‌సీ తన సొంత ఆస్తుల పోర్ట్‌ఫోలియోను కూడా మార్కెట్‌లోకి తీసుకువెళ్తున్నది. దీంట్లోభాగంగా ఈ రెండు సంస్థలకు చెందిన న్యూఢిల్లీ, ముంబై, ప్రయాగ్‌రాజ్, చెన్నైలలో ఉన్న ఆస్తులపై దృష్టి సారించింది.

హైదరాబాద్‌లో యాపిల్ స్టోర్

ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ యాపిల్..



హైదరాబాద్‌లో తన తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించబోతున్నది. వచ్చే నెల 10న హైదరాబాద్‌లో ఈ స్టోర్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. దీంతో దేశవ్యాప్తంగా కంపెనీ ఏర్పాటు చేసిన స్టోర్ల సంఖ్య ఏడునకు చేరుకోబోతున్నాయి. ఇప్పటికే సంస్థకు ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, పూణె, నోయిడాలో ఉన్నాయి. ఈ స్టోర్లో కంపెనీకి సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తుల్లో ఐఫోన్లతోపాటు మ్యాక్‌బుక్స్, ఐపాడ్స్‌తోపాటు ఇతర ఉత్పత్తులను కూడా విక్రయించనున్నది.

జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దు సులభం

నిబంధనలు సవరించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ



వ్యాపారవేత్తలకు ఊరటనిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సెంట్రల్ జీఎస్టీ నిబంధనలు-2017లో పలు మార్పులు చేసింది. డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం, జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దు కోసం దరఖాస్తు చేసుకునే వ్యాపారులు తమ పెండింగ్ రిటర్నులన్నింటినీ సమర్పించి, పన్నులు, వడ్డీ, ఆలస్యపు ఫీజులు, జరిమానాలు, ఇతర బకాయిలను పూర్తిగా చెల్లించినట్లయితే జీఎస్టీ కామన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా రద్దుకానున్నది. దరఖాస్తులో కోరిన తేదీ నుంచే ఈ రద్దు అమల్లోకి రానున్నట్టు, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఫామ్ జీఎస్టీ ఆర్ ఈజీ-38 ద్వారా ఆన్‌లైన్‌లోనే తెలియజేస్తారని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. గతంలో ఉన్న రూ.2.5 లక్షల నెలవారీ పన్ను పరిమితి, ముందస్తు జీఎస్టీఆర్-10 దాఖలు వంటి షరతులను కూడా తొలగించడంతో అర్హులైన అందరికీ ఈ ప్రక్రియ సులభతరంకానున్నది. కేంద్రం తీసుకొచ్చిన ఈ సంసరణలతో తెలంగాణలోని లక్షలాది మంది చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ దారులకు భారీ ఊరట లభించినట్టు అయింది.

ప్రతి చిన్నారికి రెండు స్పేస్ ఎక్స్ షేర్‌లు.. ఎక్స్ వేదికగా ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన..!



స్పేస్ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా సంచలన ప్రకటన చేశారు. అమెరికాలోని ప్రతి చిన్నారికి రెండు స్పేస్ఎక్స్ షేర్లు అందిస్తామని ఆయన వెల్లడించారు. రెండు షేర్లలో ఒకటి కంపెనీ తరఫున, మరొకటి తాను తన వ్యక్తిగతంగా అందిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం యాక్టివ్‌గా ఉన్న ప్రతి 'ట్రంప్ అకౌంట్'కు కంపెనీ కొత్తగా ఒక క్లాస్ ఏ కామన్ స్టాక్ షేర్‌ను కేటాయిస్తుంది. దీనికి సమానంగా మస్క్ కూడా వ్యక్తిగతంగా మరో షేర్‌ను జోడిస్తారు. అయితే మస్క్ వ్యక్తిగతంగా ఇచ్చే షేర్లకు కూడా ట్రంప్ అకౌంట్లతో సంబంధం ఉంటుందా..? లేదా వాటికి ఏవైనా లాకప్ పీరియడ్ నిబంధనలు వర్తిస్తాయా..? అనే దానిపై స్పేస్ఎక్స్ స్పందించాల్సి ఉంది. గత నెలలో కూడా మస్క్ ఇలాంటి ప్రకటనే చేశారు. వచ్చే ఏడాది అమెరికాలోని ప్రతి చిన్నారికి తన స్పేస్ఎక్స్ షేర్లలో ఒకటి ఇస్తానని చెప్పారు. అంతకుముందు అక్టోబర్‌లో స్పేస్ఎక్స్ ప్రెసిడెంట్ గ్విన్ షాట్‌వెల్, ఆమె భర్త కూడా ట్రంప్ కార్యక్రమం కింద 2 మిలియన్లకు పైగా పిల్లలకు తమ స్పేస్ఎక్స్ షేర్లను ఇస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థికవ్యవస్థలో వాటాలుగా ఉండే షేర్లను నేరుగా ప్రజలకు అందించడమే సరైన మార్గమని మస్క్ తన తాజా పోస్టులో అభిప్రాయపడ్డారు.

టాటా సన్స్‌లో తీవ్రస్థాయికి నాయకత్వ వివాదం.. బాంబే హైకోర్టుకు టాటా ట్రస్టులు..!



భారతదేశ దిగ్గజ పారిశ్రామిక సంస్థ అయిన టాటా సన్స్ లో నాయకత్వ వివాదం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్ ను మళ్లీ నియమించడాన్ని సవాల్ చేస్తూ టాటా ట్రస్టులు బాంబే హైకోర్టు ను ఆశ్రయించాయి. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని, రూ.65 కోట్ల నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ చట్టపరమైన చర్యలకు పూనుకున్నాయి. సర్ దొరాబ్జీ టాటా ట్రస రతన్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ ఈ నెల 25న ఈ మేరకు తీర్మానాలు చేశాయి. 2027 ఫిబ్రవరి 21 నుంచి మరో ఐదేళ్ల కాలానికి చంద్రశేఖరన్‌ను తిరిగి నియమిస్తూ సెప్టెంబర్ 17న టాటా సన్స్ బోర్డు తీసుకున్న నిర్ణయం చెల్లదని ట్రస్టులు వాదిస్తున్నాయి. టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లోని ఆర్టికల్ 121 ప్రకారం.. కీలకమైన బోర్డు నిర్ణయాలకు టాటా ట్రస్టులు నామినేట్ చేసిన డైరెక్టర్లలో మెజారిటీ సభ్యుల ఆమోదం తప్పనిసరి. అయితే చంద్రశేఖరన్ పునర్‌నియామకం విషయంలో ఈ నిబంధనను ఉల్లంఘించారని ట్రస్టులు ఆరోపిస్తున్నాయి. సెప్టెంబర్ 17న జరిగిన సమావేశంలో ట్రస్ట్ నామినీ అయిన నోయెల్ టాటా ఈ తీర్మానాన్ని వ్యతిరేకించగా.. మరో నామినీ వేణు శ్రీనివాసన్ మద్దతు తెలిపారు. దాంతో సమావేశానికి అధ్యక్షత వహించిన స్వతంత్ర డైరెక్టర్ హరీశ్ మన్వానీ తన నిర్ణయాత్మక ఓటువేసి తీర్మానాన్ని ఆమోదింపజేశారు. అయితే ఈ కాస్టింగ్ ఓటు ఆర్టికల్ 121ను అధిగమించజాలదని, కాబట్టి ఆ తీర్మానం చెల్లదని ట్రస్టులు పేర్కొంటున్నాయి. ఎస్‌డీటీటీ ద్వారా రూ.50 కోట్లు, ఆర్‌డీటీటీ ద్వారా రూ.15 కోట్లతోపాటు 18 శాతం వడ్డీని నష్టపరిహారంగా కోరుతున్నాయి. ఈ తాజా పరిణామంతో దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యంలో నాయకత్వ పోరు మరింత ముదిరింది.